విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 08 అక్టోబరు 2025 8 పేజీలు

వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

ఉభయగోదావరి జిల్లాల కలెక్టరేట్లలో ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-తూర్పుగోదావరి/కాకినాడ/ఏలూరు/ భీమవరం : రామాయణాన్ని మహాకావ్యంగా లోకానికి పరిచయం చేసిన వాల్మీకి మహర్షి జీవితం నేటి ఆధునిక సమాజానికి ఆదర్శనీయమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కె.ఆర్.ఆర్.సి., స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కరరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భాస్కర రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే. భాస్కర రెడ్డి మాట్లాడుతూ, "వాల్మీకి మహాకవి అంటే ప్రపంచ వ్యాప్తంగా అందరికీ తెలిసిన పేరు. వాల్మీకి మొదట బోయవాడైనా, జ్ఞానం ద్వారా రామాయణాన్ని రచించి వాల్మీకి మహర్షిగా పేరుగాంచి పూజింపబడుతున్నారని అన్నారు. జ్ఞానం ఉంటే మనిషి సాధించలేనిదేమీ

తూర్పుగోదావరి కలెక్టరేట్‌లో

లేదన్నారు. సిపిఓ ఎల్. అప్పలకొండ మాట్లాడుతూ "రామాయణం రచన ద్వారా సీతారాముల సద్గుణాలు, కుటుంబ విలువలు, పాలనా సూత్రాలు, సమాజ శ్రేయస్సు వంటి ఎన్నో జీవన సూత్రాలను వాల్మీకి మహర్షి అందించారని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలిలన్నారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బి. శశాంక మాట్లాడుతూ "రామాయణం సామాజిక నీతిని బోధించే గ్రంథం అన్నారు. వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో, ఏడు కాండములతో మానవాళికి అద్భుతమైన కావ్యాన్ని అందించారని అన్నారు. తొలుత బిసిపిఓ ఎల్.

కాకినాడ కలెక్టరేట్‌లో

అప్పల కొండ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బి. శశాంక, ట్రైబల్ ఆఫీసర్ కే.ఎన్. జ్యోతి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ముత్యాల సుబ్బారావు తదితరులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కే.ఎన్. జ్యోతి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ముత్యాల సుబ్బారావు, కలెక్టరేట్ నుంచి సూపరింటెండెం ట్‌లు, బిసి సంక్షేమ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో: బోయవాడైనా ఒక సాధారణ మనిషి మహా

ఏలూరు కలెక్టరేట్‌లో

పశ్చిమగోదావరి కలెక్టరేట్‌లో

ఋషిగా మారి రామాయణం వంటి దివ్యమైన గ్రంథాన్ని రచించడం గొప్ప విశేషమని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ఆదికవి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ▶మిగతా 2లో..

కొల్లేరు ప్రజల మనోభావాలకు అనుగుణంగా చర్యలు

రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే

విశాలాంధ్ర-ఏలూరు: కొల్లేరు ప్రజల మనోభావా లకు అనుగుణంగా ప్రభుత్వానికి నివేదించి, తదనంతరం చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే పేర్కొన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేటు గౌతమి సమావేశ మందిరంలో మంగళవారం కొల్లేరు ప్రాంతం అభివృద్ధి, ప్రజల సమస్యలు పరిష్కారంపై జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, అటవీ, పర్యావరణ శాఖల ప్రత్యేక కార్యదర్శి శరవణనన్, ఏపీ ఆప్కాబ్, ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు, కైకలూరు ఎమ్మెల్యేలు డాక్టర్ కామినేని

శ్రీనివాస్, దెందులూరు ఎమ్మెల్యే చింతమ నేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా 2:40 గంటల పాటు కొల్లేరు ప్రాంత మండలాలు వారీగా రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఏలూరు అర్బన్, ఏలూరు రూరల్, భీమడోలు, దెందులూరు, పెదపాడు, నిడమర్రు, ఉంగుటూరు, కైక లూరు, మండవల్లి, పశ్చిమ గోదావరి జిల్లాలో ఆకివీడు మండలం కలిపి మొత్తం ఉమ్మడి జిల్లాలో పది మండలాలలో కొల్లేరు ప్రాంతం ఉందని వివరించారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులు, తీసుకున్న చర్యలు, కొల్లేరు విస్తీర్ణం మ్యాపు ద్వారా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అటవీ, పర్యావరణం శాఖల ప్రత్యేక కార్యదర్శి ▶మిగతా 2లో..

సీజేఐపై దాడికి యత్నం దుర్మార్గం

ప్రజా సంఘాల ఆందోళన

విశాలాంధ్ర - రాజోలు : భారతదేశ అత్యున్నత ధర్మాసనమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై సనాతన ధర్మం పేరుతో దాడికి యత్నించడం భారత దేశ ప్రతిష్టను దెబ్బ తీయడమేనని ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ, దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు జస్టిస్ గవాయ్ పై దాడికి యత్నించిన సంఘటనను వ్యతిరేకిస్తూ ▶మిగతా 2లో..

గిరిజనుల సమస్యలకు ప్రాధాన్యం

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం : గిరిజనుల సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్య తను ఇచ్చి వెంటనే స్పందించాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అధికారులను ఆదేశించారు. కోటరామచంద్రా పురంలోని ఐటిడిఏ సమావేశపు హాలులో

మంగళవారం గిరిజనులు, గిరిజన సంఘాల ప్రతినిధుల నుండి అర్జీలను హుస్సేన్ స్వీకరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసమే జాతీయ ఎస్టీ కమిషన్ పనిచేస్తుందన్నారు.ఇక్కడ తనకు అందిన అర్జీలలో ఎన్నో సంవత్సరాల ▶మిగతా 4లో..

రాజమండ్రికి మున్సిపల్ కమిషనర్‌ను నియమించండి

- కమిషనర్ లేక రాజమండ్రి పాలన అస్తవ్యస్తం
- ఏఐటీయూసీ నేతలు తాటిపాక మధు, కె. రాంబాబు విమర్శ

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం : గత ఐదు నెలలుగా రాజమండ్రి నగర పాలక సంస్థకు కమిషనర్ లేకపోవడంతో పాలన ముఖ్యంగా పారిశుధ్యం, మున్సిపల్ కార్మికుల సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని అస్తవ్యస్తంగా తయారైందని ఏఐటీయూసీ జిల్లా నాయకులు తాటిపాక మధు, కె. రాంబాబు తెలిపారు. రాజమండ్రికి కమిషనర్ను నియమించాలని, మున్సిపాలిటీ అవుట్సోర్సింగ్ విభాగంలో చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు యివ్వాలని, 60 ఏళ్ళు నిండిన ఔట్సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకత్వంలో మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా తాటిపాక మధు, కె. రాంబాబు మాట్లాడుతూ

రాజమహేంద్ర వరం లాంటి చారిత్రక నగరానికి కమిషనర్ను నియ మించడానికి ఎందుకు జాప్యం జరుగుతుందో అర్థం కావడం లేదన్నారు. ఒకపక్క గోదావరి పుష్కరాలు దగ్గర పడుతున్నాయని అయినా ప్రభుత్వానికి చలనం లేదని అన్నారు. ప్రతిరోజు అనేక మున్సిపల్ కార్మికుల సమస్యలు ఉంటాయని ప్రతిసారి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడం ఇబ్బందికరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. చాలా వార్డుల్లో శానిటేషన్ ఎక్కువైందని దానికి సరిపడా సిబ్బంది లేరని దీనితో కార్మికులకు ▶మిగతా 2లో..

గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దండి

విశాలాంధ్ర- ఉంగుటూరు : గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది ప్రజల మన్ననలను పొందాలని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం హాలులో మండలంలో సర్పంచులు, కార్యదర్శుల ఎల్‌జీడీఎస్ కోసం (లోకల్ గవర్నెన్స్ అండ్ డెవలప్‌మెంట్ స్కిల్స్) శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులను ఎంపీపీ ప్రారంభించారు.

ఆమె మాట్లాడుతూ శిక్షణ తరగతుల ద్వారా పరిపాలనపై మంచి అవగాహన ఉంటుందన్నారు. ఎంపీడీవో జీఆర్ మనోజ్ మాట్లా డుతూ పంచాయతీల పరిపాలన, పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. పంచాయతీ వ్యవస్థలో మెరుగైన పనితీరుకు దోహదపడతాయన్నారు. రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు తమ కర్తవ్యాలను సమర్థవంతంగా నిర్వహించడానికి, పంచాయతీలను మెరుగ్గా అభివృద్ధి చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ తరగతుల్లో సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు ఎంపీపీ శ్రీలక్ష్మి, ఎంపీడీవో మనోజ్, ఉంగుటూరు, చేబ్రోలు, కంసాలగుంట గ్రామ సర్పంచులు బండారు సింధు, రాందే లక్ష్మి సునీత, శాంతి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలించిన ఎంపీటీసీలు

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలం నారాయణపురంలో మంగళవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.

మండల పరిషత్ నిధులు రూ. 6లక్షలతో సిమెంటు రోడ్డు పనులు చురుగ్గా జరుగు తున్నాయి. ఈ పను లను ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, అరివెల్లి మహాలక్ష్మి దానయ్య, ఇంజినీర్ అసిస్టెంట్ విజయ్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రేపటి నుంచి సువార్త సభలు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : ఈ నెల 9, 10, 11, వ తేదీలలో స్థానిక తారక రామా నగర్ లో క్రీస్తు సంఘం చర్చి, వద్ద సంఘ కాపరి బొగ్గవరపు బాబురావు ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంత్రం 7 గంటల నుండి దేవుని రాజ్య సువార్త సభలు నిర్వహించనున్నారు.

ముఖ్య ప్రసంగికులుగా పి.డి.డి. బిషప్ మండపేట, పి. నాగభూషణం జంగారెడ్డిగూడెం, వి. మోజేష్ ధర్మాజీ గూడెం నుండి విచ్చేస్తారని, ఈ సభల్లో విశ్వాసులంతా పాల్గొని విజయవంతం చేయాలని బాబురావు పేర్కొన్నారు.

దుర్మార్గం

(1వ పేజీ తరువాయి)

మంగళవారం రాజోలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ పై దాడికి యత్నించడం ప్రజాస్వామ్య విలువలకు, న్యాయప్రస్థానానికి, రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదాకాలు ఇవ్వడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వ మద్దతుదారులతో సనాతన ధర్మం పేరుతో సీజేఐ గవాయ్ పై దాడికి యత్నించారని అన్నారు. సీజేఐపై దాడికి యత్నించిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ ఇన్‌చార్జి కుమారికి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీపాటి శివప్రసాద్, బత్తుల మురళీకృష్ణ, కొల్లాబత్తుల సతీష్, చిలకపాటి శ్రీధర్ కలిగితి పళ్ళం రాజు, చింతా శ్రీనివాస్, అడ్వకేట్స్ జాలెం భాస్కరరావు, గొల్లమందల స్టాలిన్, కోరుకొండ రాజా, బత్తుల సరస్వతీరావు, పి.ఆనంద్, తెన్నేటి త్రిమూర్తులు, జిల్లెళ్ళ శ్రీను, చింతా మధు తదితరులు పాల్గొన్నారు.

నియమించండి

(1వ పేజీ తరువాయి)

పని ఒత్తిడి పెరుగుతుందని ఆయన అన్నారు. మున్సిపల్ ఔట్సోర్సింగ్, చనిపోయిన కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని గత నాలుగు సంవత్సరా లుగా కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా చివరికి ఫైలు పూర్తయిన తర్వాత ఆ ఫైల్ పై సంతకం పెట్టడానికి కమిషనర్ లేకపోవడం దాంతో కలెక్టర్‌తో సంతకం పెట్టడం కోసం అధికారులు తిరుగుతున్నా కలెక్టర్ పని ఒత్తిడి కావడంతో తమ సమస్య అలాగే మిగిలిపోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మున్సిపల్ కమిషనర్ను నియమించాలని, జిల్లా కలెక్టర్ పెండింగ్లో ఉన్న మున్సిపల్ ఫైల్స్ ను తక్షణమే క్లియర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి అధ్యక్షులు రెడ్డి రమణ, ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. దుర్గమ్మ, ఆఫీస్ బేరర్స్ కాకి శారద, పసతుల పోలమ్మ, బంగారు గిరి, గూడుపు గిరి తదితరులు పాల్గొన్నారు.

చర్యలు

(1వ పేజీ తరువాయి)

శరవణనన్ కు వివరించారు. గత వరదల సమయంలో బుడమేరు నుండి ఎక్కువ వరదనీరు కొల్లేరుకు చేరినా యుద్ధప్రాతి పదికన చర్యలు చేపట్టి కొల్లేరు ప్రాంతంలో ఒక గ్రామాన్ని కూడా ముంపుబారిన పడకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత మనోభావాలకు అనుగు ణంగా ప్రభుత్వానికి నివేదించి, తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏపి అప్కాబ్, ఉమ్మడి జిల్లాల చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు పైగా అవుతుందని, కొల్లేరు ప్రాంత సమస్యలు తీరి అభివృద్ధికోసం కొల్లేరు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. జిల్లాలో కొల్లేరు, అటవీ భూములు సరిహద్దులకు సంబంధించిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. అటవీ, ఇరిగేషన్, రెవిన్యూ ,తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కొల్లేరు సమస్యను పరిష్కరించాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తమకు, అటవీశాఖ అధికార్లకు సమన్వయం కొరవడిందని, కనీసం తమకు సమాచారాన్ని కూడా ఇవ్వడం లేదన్నారు. కోమటిలంకకు చాలా సమస్యలు ఉన్నాయని, బ్రిడ్జి నిర్మాణంకు ఇంకా అనుమతులు రాలేదని చెప్పారు. కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత అభివృద్ధి చాలామటుకు చేసుకోగలిగామని, మిగిలిన పనులు కూడా పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో ఆక్వా చెరువులు లేవని, అంతా క్లియరుగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, ఆయా మండలాల తహశీల్దార్లు , ఫారెస్టురేంజి అధికారులు పి.మోహిని విజయలక్ష్మి, కె.వి.రామ లింగాచార్యులు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వే అధికారులు, రెవిన్యూ, అటవీశాఖ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయం

(1వ పేజీ తరువాయి)

షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రంపచోడవరం ఐటీడీఏ పీవో బి.స్మరన్‌రాజ్, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, అధికారులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు అలంకరించారు. ఈ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..భారత ఇతిహాసాలలో తొలి కావ్యంగా పేరుగాంచిన రామాయణం గ్రంథాన్ని సమాజానికి అందించిన మహర్షి వాల్మీకి జీవితం మనకందరికీ ఆదర్శప్రాయం అన్నారు. వాల్మీకి జీవన విధానాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం. లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసరావు, సెట్రాజ్ సీఈవో కెవిస్ కాశీ విశ్వేశ్వరరావు, కాకినాడ, పెద్దాపురం అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారులు, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, వెనకబడిన తరగతుల శాఖ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు: జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ముఖ్యఅతిథిగా పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, మహర్షి వాల్మీకి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం జన్మజన్మలు రుణపడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి టి.వెంకటేశ్వర రావు,బిసి కార్పొరేషన్ ఇడి పుష్పలత, జిల్లా కలెక్టరేటు, బీసీ కార్పొరేషన్, వివిధ శాఖలు ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భీమవరం: రామాయణ మహా కావ్యాన్ని రచించి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వాల్మీకి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని కలెక్టర్ అన్నారు. పుణ్యభూమి, కర్మభూమి మన భారతదేశమని, రామాయణం మన పూజ్య గ్రంథమన్నారు. అంతటి గొప్ప గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి అన్నారు. వాల్మీకి మహర్షి రామాయణంలో దాదాపు 24వేల శ్లోకాలు రాశారన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వి సూరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అనుమానాస్పద కార్యకలాపాలను అరికట్టే లక్ష్యంతో మంగళవారం జంగారెడ్డిగూడెంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీలను జంగారెడ్డిగూడెం డి.ఎస్.పి. యు. రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించినట్లు జంగారెడ్డిగూడెం సి.ఐ. ఎం.వి. సుభాష్ తెలిపారు. ఎస్ఐ జబ్బర్,ప్రత్యేకంగా డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రధానంగా జంగారెడ్డిగూడెం బస్ స్టాండ్‌తో పాటు పరిసర ముఖ్య ప్రాంతాలలో ఈ తనిఖీలు చేపట్టామని డాగ్ స్క్వాడ్‌ను ఉపయోగించి బస్టాండ్‌లోని ప్రయాణికుల లగేజీలు, పార్సిల్ ప్రాంతాలు, అనుమానాస్పద వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించి నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా అసాంఘిక కార్యకలాపాలు, మాదక ద్రవ్యాలు రవాణా, దొంగతనాలను నివారించుట కొరకు రవాణా కేంద్రాలలో జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. పోలీసు సిబ్బందిని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంచడం, డాగ్ స్క్వాడ్‌ను సమర్థవంతంగా వినియోగించినట్టు ఆయన అన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోగల్లు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం మోగల్లు ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.లిల్లీ భాను, ఎస్. ధరణి నాగ ప్రకాష్, జి.వినయ భాస్కర్, ఎం. నాగేంద్రబాబు అనే విద్యార్థులు అండర్ -14, అండర్ -17 కేటగిరీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఏలూరు ఇండోర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక అయ్యారని కోచ్ వనుం వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వి.త్రినాధులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కె. సుబ్రమణ్యం, గ్రామ సర్పంచ్ మల్లిపూడి కృష్ణకుమారి, పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు అభినందించారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నాగు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన స్థానిక బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మోడేపల్లి నాగు రానున్న రోజుల్లో మరింతగా ఎదగాలని ప్రజలకు విస్తృత స్థాయిలో సేవలు అందించాలని

శ్రీ వారాహి 24 క్రాఫ్ట్ మూవీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, సినీ డైరెక్టర్ బి. ప్రసాద్ రాజు పేర్కొన్నారు. నాగు వారాహి సంస్థ లీగల్ అడ్వైజర్ కూడా సేవలు అందిస్తున్న నేపథ్యంలో ఆయన్ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. మంగళవారం స్థానిక శ్రీ వారాహి కార్యాలయం లో నిర్వహించిన అభినందన సమావేశంలో న్యాయ వాదిగా సామాజిక సేవా కార్యకర్తగా గుర్తింపు పొందిన ఆయన విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా మరిన్ని సేవా కార్య క్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ వారాహి కమిటీ సభ్యులు ఆయన్ను దుశ్శాలువాతో సత్కరించారు. పలువురు పూల మాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వారాహి సంస్థ గౌరవ సలహాదారు నాగిరెడ్డి సత్యనారాయణ, ఉపాధ్య క్షుడు ఆకుల బాలు, కార్యదర్శి దాసరి సత్యనారాయణ, ట్రెజరర్ బండారు శివరామకృష్ణ, సభ్యులు మహంకాళి రవి కుమార్, సిహెచ్ మోహన్, వాసపల్లి జగదీష్, అయినాల మల్లిఖార్జున్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతలో దేశం తలమానికంగా ఎదగాలి

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ

విశాలాంధ్ర -భీమవరం: ప్రపంచ దేశాలు మెచ్చే విధంగా పరిశుభ్రతలో భారతదేశం తలమానికంగా నిలిపేందుకు ప్రజల సహాయ సహకారాలు ఎంతో అవసరమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. సోమవారం కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ ప్రధానోత్సవం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజ నేయులు, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంట త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛత విషయంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలు చెప్పుకునే అంత మార్పు ప్రజల సహాయ సహకారాలతోనే సాధ్యమన్నారు. రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో కిడ్నీ, లివర్ వ్యాధులు పెరిగిపోతున్నాయని ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తుందని వాటి నివారణకు ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ సర్వేక్షణ అవార్డ్స్ మాదిరిగానే, స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ కూడా స్వచ్ఛతా కార్యకలాపాల్లో అద్భుత ప్రదర్శన చూపిన వారిని గుర్తించి, అన్ని వర్గాలను స్వచ్ఛత స్ఫూర్తిని అందించడానికి, ప్రోత్సహించడమే లక్ష్యంగా రూపొందించ బడ్డాయన్నారు. పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజ నేయులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్య మని, ఆరోగ్యంగా ఉంటేనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుంద న్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశు భ్రంగా ఉంచుకోవా ల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తొలుత తాడేపల్లిగూడెంకు చెందిన వీర్నాల గౌరి కళాబృందం పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, మొక్కల పెంపకం పై ఇచ్చిన ప్రదర్శన అందరినీ ఆకట్టు కున్నది. భీమవరం జె.ఎల్.బి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పరిసరాల పరిశు భ్రతపై ఇచ్చిన సందేశాత్మక ప్రదర్శన ప్రశంసలు అందుకుంది. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి. భీమా రావు, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, ఖదీబ్ కైసర్ బానో, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, భీమవరం మున్సిపల్ కమిషనర్, కె. రామచంద్రారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛఆంధ్ర అవార్డు గ్రహీతలు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గవాయ్‌పై దాడి దారుణం

విశాలాంధ్ర -భీమవరం: సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసిందని న్యాయ వ్యవస్థ చరిత్రలో ఇది మచ్చగా మిగిలిపోతుందని డిఎన్ఆర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.అశోక్ కుమార్ ఆవేదన వ్యక్తం

చేశారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ కళాశాల ప్రాంగణం లోని న్యాయ దేవత విగ్రహం వద్ద ఐఎఎల్(ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్) ఆధ్వర్యంలో మంగళవారం ఆందో ళన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన న్యాయవాదిపై అతనికి మద్దతుగా వెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు, అధ్యాప కులు భాస్కరరావు, ఎం.చిత్రభాను, కిరణ్, స్వాతి, వీర్రాజు, రత్నం తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సేవింగ్స్-సూపర్ జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: సూపర్ సేవింగ్స్- సూపర్ జీఎస్టీపై సింగగూడెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిప్యూటీ ఎంపీడీవో సుందరి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వినియోగించే పుస్తకాలు, పెన్నులు, ఇతరత్రా వస్తువులకు ధరలో ప్రభుత్వం తగ్గించిందని డిప్యూటీ ఎంపీడీవో తెలిపారు.ప్రతి విద్యార్థి పొదుపు చేసుకోవటానికి అలవాటు పడాలని

దీనివల్ల ఆర్థికంగా బలపడతారని తెలిపారు.సూపర్ సేవింగ్స్ సూపర్ జీఎస్టీకి సంబంధించి విద్యార్థులతో మాట్లాడిం చారు.వీటిపై వీరికి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకరరావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చౌక్‌కు తరలిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-లింగపాలెం: ఉపాధ్యాయుల, ఉద్యోగుల ఆర్థిక బకాయిలు, సమస్యలు పరిష్కారం కోసం ఫ్యాప్టో ఇచ్చిన పిలుపుపై లింగపాలెం మండలం నుంచి అధిక సంఖ్యలో విజయవాడలోని ధర్నా చౌక్‌కు ఉపాధ్యాయులు తరలి వెళ్లారని యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు చలపతి, రమేష్,సాల్మన్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీరు కోరారు. 010 విధానం ఉన్నప్పటికీ ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదన్నారు. సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అవుతాయని ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు నిరాశ ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరారు.

జీఎస్‌టిపై విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-ఏలూరు: పెదపాడు శ్రీకాకరాల చంద్రశేఖరరావు జడ్పీ హైస్కూల్లో మంగళవారం విద్యార్థులకు జీఎస్ టి 2.0, సూపర్ జీఎస్టీ సేవింగ్స్ అంశాలపై పోటీలు నిర్వహించారు. వ్యాసరచన,వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన

విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. విజయ, టి.శ్రీనివాసరావు ,జె నాగరాజు, ఎస్. శ్రీనివాసరావు ,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రఫుల్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దారుణం -దళిత జెఏసి

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడం దళిత వర్గాలకు తీరని నష్టం జరుగుతుందని ప్రభుత్వం తమ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ రాష్ట్ర కన్వీనర్ కోనా జోసఫ్ డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం దళిత జెఏసి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు ధర్నా, ఆందోళన కార్యక్రమాలను నిర్వహిం చాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేదలు, బలహీన వర్గాలకు అండగా ఉండి వారి సంక్షేమానికి పాటుపడాల్సిన ప్రభుత్వం వైద్యాన్ని అందకుండా చేయడం దారుణమని నిప్పులు చెరిగారు. ప్రైవేటు వైద్య కళాశాలలతో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం

పునరాలోచించాలని వారు డిమాండ్ చేశారు. దళిత నాయకులు ఈది రవికుమార్, జంగం మాణిక్యాలరావు, బి.కమలాకర్, కొండేటి లాజర్, గాతల సంసోన్, ఆధార్ రాజు, పట్టెం శుభాకర్ , గెద్దం జార్జి, అంబటి ఆనంద్ కుమార్, వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర సెక్రటరి గంటా రాహుల్ రిచర్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేద్దాం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : గ్రామాల అభివృద్ధికి ఒక ప్రణాళికతో ముందుకు వెళితే అద్భుతాలు సాధించవచ్చని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం తాడేపల్లిగూడెం, నల్లజర్ల మండలాల సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

సర్పంచులు ప్రజలు వారికిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాల అభివృద్ధి సాధించాలన్నారు. సర్పంచ్ పదవి కాలం చివరి రోజుల్లో శిక్షణ ఎందుకని ఎవరు భావించవద్దని రానున్న రోజుల్లో కూడా గ్రామ అభివృద్ధికి ఒక పౌరుడిగా మీ భాగస్వామ్యం అవసరం అవుతుందని దానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. డ్వామా ఏపిడి జీవికే మల్లికార్జునరావు మాట్లాడుతూ ఇటు పంచాయతీ నిధులు మరోపక్క ఉపాధి హామీ నిధులతో గ్రామాభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు. జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా సేవకు కట్టుబడి పని చేసే నాయకుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కు అండగా ఉండాలని కోరారు. ఎంపీడీవో వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్పంచులు, కార్యదర్శులు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు.

సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం గ్రామపంచాయతీ పరిధిలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.బేబీ శ్రీలక్ష్మి, గణపవరం పంచాయతీ కార్యదర్శి దార్ల

శివరాం ప్రసాద్ గ్రేడ్1, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది మంగళ వారం పాల్గొని గ్రామంలోని వస్త్ర దుకాణాలను, ఎలక్ట్రికల్ గృహోపకరణాలు, వివిధ రకాల షాపులను సందర్శించి దేశవ్యాప్తంగా తగ్గిన జీఎస్టీ రేట్లు గురించి షాపు యజమానులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో భాగంగా గణపవరం బాయ్స్ హై స్కూల్ శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు జీఎస్టీ పై అవగాహన కల్పించి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల కుమారి, ఎంఈఓ-2 గొర్రెల బాలయ్య, బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బయ్యన్నగూడెంలో వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : వాల్మీకి జయంతి వేడుకలను మండలంలో బయ్యన్నగూడెం పెద్ద రామాలయం వద్ద వెంకటేశ్వర భజన సమాజం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వ హించారు. మండల టిడిపి అధ్యక్షులు పారేపల్లి నరేష్, జనసేన పార్టీ నాయ కులు మద్దు తేజవిశ్వనాథ్ , ఆరేటి ఏసుబాబు విపులంగా వాల్మీకి జీవిత చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యను

అభ్యసిస్తున్న విద్యార్థులకు వెంకటేశ్వర భజన సమాజం వారి సహకారంతో పెన్నులను పంపిణీ చేశారు. తుమ్మలపల్లి గంగరాజు, వెంకటరామయ్య, కటిక రాధాకృష్ణ ల చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటంరెడ్డి సూర్యనారా యణ, తాడి సాయిబాబా, తిరుమలశెట్టి గంగాధరం, కలవగుంటి శివ, భోగరాజు రమేష్, కోటపోతుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

గవాయ్‌పై దాడి అమానుషం

విశాలాంధ్ర -భీమవరం: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయిపై మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి దుర్మార్గులు ప్రజాస్వామ్యానికి చీడ పురుగులని బీజేపీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ధ్వంసం చేస్తూ వచ్చారని ఇలాంటి దుర్ఘటనను ప్రజా సంఘాల నాయకులు ముక్త కంఠంతో ఖండించాలన్నారు. దేశంలో ఇలాంటి దుస్థితి రాకుండా ఉండాలంటే దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెల్లబోయిన డిమాండు చేశారు. దేశ అత్యున్నత స్థాయి పదవుల్లో ఉన్న వారిని కాపాడాల్సిన అవసరం ప్రజాస్వామ్య వాదులకు ఉందని చెల్లబోయిన విజ్ఞప్తి చేశారు.

పారా స్పోర్ట్స్‌లో 'లంకపల్లి' ప్రతిభ

విశాలాంధ్ర-ముదినేపల్లి: పారా స్పోర్ట్స్ (పడవల పోటీ)లో లంకపల్లి లక్ష్మీనరసింహారావు(నాని) కాంస్య పతకం సాధించడంపై ఏపీ కయాకింగ్ కనోయింగ్ సంఘం అధ్యక్షులు బి.బలరాం నాయుడు, క్రీడాకారులు అభినందించారు.

ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం వడాలి గ్రామానికి చెందిన లంకపల్లి నాని అక్టోబర్ 4న కర్నూలు జిల్లా కరేయపురం సిటీ ఫారెస్ట్ లేక్ (సరస్సు)లో జరిగిన 4వ ఇంటర్ స్టేట్ కయాకింగ్,కనోయింగ్ ఛాంపియన్ షిప్ లో అసాధారణ నైపుణ్యం ప్రదర్శించి కాంస్య పతకాన్ని సాధించాడు.భవిష్యత్తులో ఇలాంటి అనేక విజయాలు సాధించాలని రాష్ట్రస్థాయి , జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అభినందించారు.

5 ఇసుక లారీలు సీజ్

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి ఇసుక తరలిస్తున్న ఐదు లారీలను సీజ్ చేసినట్లు ఎస్సై వి. క్రాంతి కుమార్ తెలిపారు. సోమవారం రాత్రి వాహనాలు తనిఖీలు చేస్తూ దగా ఈ లారీలను గుర్తించి

పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. కొవ్వూరు నుండి జీలుగుమిల్లి మీదుగా తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐదు లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

స్వచ్ఛ గ్రామ పంచాయతీ అవార్డు స్వీకరణ

విశాలాంధ్ర -జీలుగుమిల్లి : కామయ్యపాలెం పంచాయతీకి స్వచ్ఛ గ్రామ పంచాయతీ అవార్డు దక్కింది. పంచాయతీ కార్యదర్శి ఎల్.రవికుమార్‌కు ఏలూరులో కలెక్టర్ కె. వెట్రిసెల్వి అందజేసినట్లు ఎంపీడీవో టి.నిఖిల్ మధు చరణ్ తెలిపారు. పంచాయతీ అభివృద్ధి కి పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇచ్చినందుకు స్వచ్ఛ అవార్డుకి జిల్లా స్థాయిలో పురస్కారం అందుకున్నట్లు

ఆయన తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని కార్యదర్శి ఎల్. రవికుమార్ తెలిపారు.

దివ్యాంగుడికి ఎమ్మెల్యే సైకిల్ బహూకరణ

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : దివ్యాంగుడు సైకిల్ కావాలని సోమవారం జనవాణి కార్యక్రమంలో కోరగా మంగళవారం పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు స్పందించి సైకిల్ బహూకరించారు. ప్రజలు మెచ్చిన ప్రజా సేవకుడి త్యాగం అనిర్వచనీయమని పలువురు ఎమ్మెల్యేని ప్రశంసించారు.

న్యాయదేవతకు జడ్జిల పాలాభిషేకం

విశాలాంధ్ర -భీమవరం: భారత ప్రజల హక్కులను అంతిమంగా కాపాడేది న్యాయ వ్యవస్థేనని, ఈ వ్యవస్థలో అణగదొక్కాలనో లేదా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలనో ప్రయత్నించినప్పుడు తామంతా సంఘటితమవుతామని భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి.లక్ష్మి నారాయణ అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ భీమవరంలో న్యాయ మూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కోర్టు భవనముల సముదాయము నుండి ర్యాలీగా బయలుదేరి పాత కోర్టు భవనముల వద్ద ఉన్న న్యాయ దేవత విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.

కార్యక్రమంలో సివిల్ జడ్జి ఎం.సుధారాణి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.సురేష్ బాబు, 1వ అదనపు సివిల్ జడ్జి పి.హనీష, 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ ఎన్.జ్యోతి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్, ఏపిపి ఉండవల్లి రమేష్ నాయుడు, ఏజిపి ఉచ్చుల వరప్రసాద్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన డీఆర్డీఏ, పశుసంవర్ధక శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం యాన్యువల్ క్రెడిట్ ప్లాన్ కింద జిల్లాకు 1,419 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు.

ఎస్ హెచ్ జి మహిళలు వీటి స్థాపన ద్వారా ఆర్థిక పురోభివృద్ధి సాధించా లన్నారు. పెరటి కోళ్లు, ఎద్దులు, దూడలు, పాడి గేదెలు, మేకలు పెంపకం యూనిట్లు, మినీ పౌల్ట్రీ ఫారం, గొర్రెల, పొట్టేళ్ల యూనిట్లు నెలకొల్పడం ద్వారా ఆర్థిక ప్రగతి సాధించాలని లబ్ధిదారులను కోరారు. వీటి కొనుగోలుకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పాల దిగుబడి తక్కువగా ఉందని, పాల దిగుబడి పెంచేందుకు మేలు జాతి ఆవులు, గేదెలు, కొనుగోలులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పక్క రాష్ట్రాల నుండి కాకుండా సమీప జిల్లాల నుండి, మన జిల్లా వాతావరణానికి అనువుగా ఉండే ఆవులు, గేదెలు, కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. జిల్లాలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ సాగుకు ప్రోత్సహించాలని, రైతాంగానికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డిఆర్‌డిఎ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు ఎల్.కె.సుధాకర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జవ్వాది హుస్సేన్, డిపిఎంలు ఎస్.కృష్ణకుమారి, డి.వెంకటేశ్వరరావు, ఎం.బాలాజీ, జిల్లాలోని అన్ని మండలాల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యం (1వ పేజీ తరువాయి)

నుండి అధికారులు చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎక్కువ మంది గిరిజనులు తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ఈ విషయంపై హుస్సేన్ స్పందిస్తూ గిరిజనులు తమ సమస్యలను అధికారులకు తెలియజేస్తే పరిష్కార మవుతాయన్న నమ్మకంతో ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారని, వారి సమస్యలు పరిష్కరించకుండా పలుమార్లు కార్యాల యాల చుట్టూ తిప్పుకోవడం సరికాదన్నారు. అర్హత కలిగి, నిబంధనల మేరకు పరిష్కరించే సమస్యలను వెంటనే పరిష్క రించాలని, అలాకాక గిరిజన సమస్యల పట్ల అలసత్వం వహించే అధికారులపై తగువిధంగా చర్యలు తీసుకుంటామని హుస్సేన్ హెచ్చరించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలా లకు 2024 జులై లో వచ్చిన వరద ఉధృతికి పెదవాగు ప్రాజెక్ట్ కు గండి పడడంతో ఎన్నో కుటుంబాలు ఇళ్ళు, పాడిపశువుల ఆస్తులు కోల్పోయారని, వారికి నష్ట పరిహారం అంద లేదని, దెబ్బతిన్న పెదవాగు ప్రాజెక్ట్ కు మరమ్మతులు చేయించాలని కోరగా, హుస్సేన్ స్పందిస్తూ పెదవాగు ప్రాజెక్ట్ కు సంబంధించి 80 శాతానికి పైగా ఆంధ్రప్రదేశ్ లో ఉందని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టారని, త్వరలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. వంకావారిగూడెంలో నేవీ ఆయుధ డిపో ఏర్పాటుపై అభ్యంతరం తెలియజేస్తూ పెద్దవత్తున గిరిజనులు, గిరిజన సంఘాలవారు సభ్యులు హుస్సేన్ కు అర్జీ అందించారు. నేవీ ఆయుధ డిపోకు గిరిజనుల భూములను కాక, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ జిరాయితీ భూములు సేకరించాలని, తమ భూములు సేకరించ కుండా న్యాయం చేయాలని కోరుతూ అర్జీలను సమర్పించారు. సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ రాములు నాయక్, జంగారెడ్డిగూడెం ఇంచార్జ్ ఆర్డీఓ ఎం. ముక్కంటి, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ, భూసేకరణ అధికారులు, గిరిజన ప్రాంతాలకు చెందిన తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం

ఎంపీ పుట్టా మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు: కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు, మహా పురుషులవుతారన్న మాట లకు వాల్మీకి మహర్షి జీవితం ఒక ప్రత్యక్ష నిదర్శనం అని ఎంపీ పుట్టా మహేష్

కుమార్ మంగళ వారం ప్రకటనలో తెలిపారు.రామాయణ మహా కావ్యాన్ని రచించిన వ్యక్తిగా ప్రతి హిందువు పూజించాల్సిన మహాఋషి వాల్మీకి అని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయ కం అన్నారు. వేట వృత్తిగా అడవుల్లో బోయవాడిగా జీవిస్తున్న సమయంలో.. ఒక ప్రాణం తీయడం ఎంత తప్పో తెలుసుకుని ఘోర తపస్సు చేసి, ఋషిగా మారిపోయిన వాల్మీకి చరిత్ర అందరూ తెలుసు కోవాలన్నారు. మహర్షిగా మారిన తర్వాత 23 వేల శ్లోకాలు,4 లక్షల ఎనభైవేల పదాలతో రామాయణ మహా కావ్యాన్ని రచించి,కోట్లాదిమంది భారతీయులకు మహాగ్రంథాన్ని ప్రసా దించారని తెలిపారు. ఏలూరు ఎంపీ క్యాంపు కార్యా లయంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ప్రభుత్వాసుపత్రిలోనే పురుడు పోసుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకోవాలని, ప్రభుత్వం అందించే పథకాలను వినియోగించు కోవాలని భీమవరం డిపిఎంఓ డాక్టర్ సిహెచ్ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం గణప వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే నెలవారి సమీక్ష సమావేశం

నిర్వహించారు. ఆశా కార్యకర్తలకు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లకు , ఏ ఎన్ ఎం లకు సమీక్ష నిర్వహించారు. ప్రతి ఆశ కార్యకర్త తమ పరిధిలో ఉన్న గృహములను తప్పనిసరిగా సందర్శించి కీటక జనిత వ్యాధులపై అనగా మలేరియా, డెంగు, చికెన్‌గున్యా వ్యాధు లపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత అతి ప్రాముఖ్యమని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కుంటే కొన్ని వ్యాధులు రాకుండా కాపాడుకో వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాలాది విల్సన్ బాబు, ఆశ నోడల్ అధికారి సిహెచ్ వి.సత్యవతి, బాల మురళి కృష్ణ, హెచ్‌వి పద్మజ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల స్థాయి ఆటలు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో నూజివీడు మండల స్థాయి ఆటలు పోటీలు మంగళ వారం ప్రారంభమై నట్లు నూజివీడు బాలిక ఉన్నత పాఠ

శాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు దొక్కు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల కోర్టును సెయింట్ థామస్ పాఠ శాల ప్రధానోపా ధ్యాయులు రెవరెండ్ బ్రదర్ కిషోర్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల ఇన్‌చార్జి స్వప్న, డివిజన్ ఇన్‌చార్జి రమేష్ వ్యాయామ ఉపాధ్యాయులు అలీ ఖాన్, సరళ, రవీంద్ర, సుకుమార్, నాగేశ్వరరావు, సతీష్, రాజేంద్రప్రసాద్ బాల భాస్కర్, వనజ, ప్రభాకర్, రాణి, మంజుల వాణి, హారతి పాల్గొన్నారు.

నిడమర్రు ఎస్ఐగా రమేష్

విశాలాంధ్ర - గణపవరం: నిడమర్రు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ఐ) గా ఎస్ ఎన్ వి వి రమేష్ మంగళవారం నిడమర్రు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన నిడమర్రు పోలీస్ స్టేషన్‌కు ఏలూరు విఆర్ నుండి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు పనిచేసిన ఎస్ఐ వీరప్రసాద్ బదిలీపై ఏలూరు విఆర్ కు వెళ్లారు.

ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన కలెక్టర్ కీర్తి

విశాలాంధ్ర - తూర్పు గోదావరి : జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం మధ్యాహ్నం సమయంలో జిఐఆండిటి రోడ్డులోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై కలెక్టర్ ఆరా తీశారు. పలు వార్డులు, పరికరాలు, రికార్డులు పరిశీలించారు. మందుల నిల్వలు, పరీక్షల నిర్వహణ, అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న సేవలపై సవివరంగా చర్చించి, ఎటువంటి రాజీ లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పన పై తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం జి జి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ తనిఖీలో జీజీహెచ్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ బి. సౌభాగ్యలక్ష్మి, జీజీహెచ్ స్పెషల్ ఆఫీసర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం సరే ... రాకపోకలకు దారేది?

విశాలాంధ్ర - సీతానగరం: ఏటిగట్టు ప్రధాన రహదారి సుమారు 12కిలోమీటర్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయి. అయితే ఈ రహదారి నిర్మాణం పనుల జరుగుతుండడంతో ఈ రహదారిపై ఇటువంటి వాహనాలకు ప్రవేశం లేదంటూ పంచాయతీరాజ్ శాఖ వారు బోర్డులను ఏర్పాటు చేశారు. దీనితో ఈ ఏటు కట్టు పొడవునున్న మూడు గ్రామాల ప్రజలు తమకు రాకపోకలకు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పైప్ లైన్ రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేసి రాకపోకలకు మా పిల్లల చదువులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ రహదారి మార్గం చూపించాలని కోరుతున్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పైప్ లైన్ రోడ్డు పాదాలమ్మ గుడి వద్ద నుండి ఉన్న రహదారిని తాత్కాలిక మరమ్మతులు చేసి మా మూడు గ్రామాల ప్రజల రాకపోకలకు ప్రధాని రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకూ మాకు మార్గం చూపించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ రహదారి మరమ్మతులు చేయడం వల్ల మాకు రహదారితో పాటు ఏటిగట్టు రోడ్డు నిర్మాణ పనులు ఎటువంటి ఆటంకం లేకుండా త్వరితగతిన పూర్తి పూర్తవు తాయని ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేదల పాలిట వరం సీఎం సహాయనిధి

విశాలాంధ్ర - కొవ్వూరు : పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల కు మేలు చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మండలంలోని 12 మందికి సీఎం సహా యనిధి మంజూరైన రూ. 5,70,693 విలువగల చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ పర్సన్ సూరపనేని చిన్ని, ఎంపీ పీ కాకర్ల నారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, ఎస్సీ కార్పొరే షన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, అర్జిల్లె రామకృష్ణ జనసేన మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, శివవరిగేటి కాంతారాజు, కొక్కిరపాటి వెంకటేష్, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దేవరపల్లికి చెందిన తంగేళ్ల శివ శంకర్ సత్యవాణి దంపతులు సోమవారం రూ.ఐదు లక్షలు విరాళం ఆలయ కమిటీ చైర్మన్ అంబటి శ్రీని వాస్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాసరావు తంగే ళ్ల శివశంకర్‌ను అభినందించారు. శివశంకర్ సత్యవాణి దంపతులను కుటుంబ సభ్యులను ఆలయ ప్రధాన అర్చకులు కేశవాచార్యులు దుర్గాప్రసాద్ ఆచార్యులు వేద ఆశీర్వచ నాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ సత్యవాణి దంపతులు కుమార్తెలు దోల శ్రీ రమ్య దోల లహరి కుమారుడు వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన కార్మికుల ఆరు సంవత్సరాల నిరీక్షణ

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : గడిచిన ఆరు సంవత్సరాలుగా పేపరుమిల్లు కార్మికుల నిరీక్షణకు మంచి అగ్రిమెంట్ లభించి, వారి జీవితాల్లో వెలు గులు వచ్చాయని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆది రెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఇది కూటమి ప్రభుత్వ విజయమని గర్వంగా చెబుతున్నామన్నారు. పేపర్ మిల్లు కార్మికులకు నూతన వేతన ఒప్పందం కుదిరిన నేపథ్యంలో పేపర్ మిల్లు యూనియన్ నాయ కులు, కార్మికులు మంగళవారం స్థానిక తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని కలిసి ధన్యవాదములు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ, తరచూ కార్మికులు తమకు జరుగుతున్న అన్యాయంపై వివరించినపుడు తెలుగుదేశం పార్టీని, టీఎన్టీయుసిని నమ్మాలని, తప్పకుండా తాము అధికారంలోకి వచ్చాక మంచి అగ్రిమెంట్ చేసి, న్యాయం చేస్తామని చెప్పా మని ఆయన గుర్తుచేసారు. పర్మినెంట్ కార్మికుల మొదలుకుని కాంట్రాక్ట్ కార్మికుల వరకు అందరికీ న్యాయం జరిగే విధంగా మంచి అగ్రిమెంట్ చేయించ గలిగామన్నారు. ఈ15 నెలల కాలంలో పేపరు మిల్లు గేటు దగ్గర ఆందోళనలు జరుగుతుంటే, మాజీ ఎంపీ భరత్ అక్కడకు ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నిం చారు. ఆఖరికి అగ్రిమెంట్ అవుతుంటే, వైసిపి వాళ్ళు మోకాలడ్డారని ఆయన విమర్శించారు. మిల్లులో 4000మంది కార్మికులుంటే అందులో తన ఓటర్లు ఎంతమంది ఉంటారన్నది బేరీజు వేసుకుకోండా అందరికీ న్యాయం చేయాలని చూశానని ఎమ్మెల్యే వాసు అన్నారు. అగ్రిమెంట్ ఆలస్యం కారణంగా కార్మికులు కడుపుమంటతో కేకలు వేస్తుంటే, నిస్స హాయతకు మదన పడ్డానని, మొత్తానికి బాగా నలిగి పోయినప్పటికీ కార్మికులందరికీ న్యాయం చేయగలిగి గామన్నారు. యాజమాన్యం మొండి వైఖరితో ఉన్నప్పటికీ కార్మికులే తమకు ముఖ్యమని వ్యవహరించామని, అదేవిధంగా పరిశ్రమలు ఉండాలని ఆలో చన చేశామని, ఎక్కడా ప్యాకేజీ కోసం చూడలేదని ఆయన స్పష్టం చేసారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ 5సంవత్సరాలకు పైగా ఎన్నికలు, అగ్రిమెంట్ లేకపోవడంతో కూటమి ప్రభుత్వ దృష్టికి తెచ్చామని ఎమ్మెల్యే వాసు ఎంపీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్ తదితరులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో టిడిపి నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు, నక్కా చిట్టిబాబు, ఉప్పులూరి జానకి రామయ్య, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, దుత్తరపు గంగాధర్, పేపర్ మిల్లు నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తేలని పంచాయతీ

- ఎమ్మెల్యే ఆదేశించినా కానరాని ఫలితం
- తూతూ మంత్రంగా సాగిన వేములూరు పంచాయతీ విచారణ
- ఉన్నతాధికారులకు సైతం భాగం ఉందా?
- విచారణపై అనుమానం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - కొవ్వూరు , తూర్పుగోదావరి : నియోజకవర్గ ప్రజా ప్రతినిధి అయిన ఎమ్మెల్యే ఆదేశాలకే దిక్కులేని పరిస్థితి ఎదురైంది. కొవ్వూరు మండలం వేములూరు పంచాయతీలో చోటు చేసుకున్న అవకతవకలపై ఆ గ్రామ పంచాయతీ సభ్యులు కొంతమంది ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు ఈనెల 16న ఫిర్యాదు చేశారు. గ్రామంలో చేపట్టిన పనులలో దాదాపు కోటి రూపాయల వరకు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు అందుకున్న ఎమ్మెల్యే పంచాయతీ ఉన్నతాధికారులను విచారణ జరిపి విషయాన్ని నిగ్గు తేల్చాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కొవ్వూరు మండల పరిషత్ విస్తరణాధికారి(ఈవోపీఆర్డి) ప్రకాష్ వేములూరు పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి సర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో విచారణ నిర్వహించారు. ఇది జరిగి సుమారు వారం రోజులు కావస్తున్నా నివేదిక మాకు అందలేదంటూ పంచాయతీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. దీని వెనుక రహస్యం ఏదైనా దాగి ఉందా అన్న అనుమానాన్ని వార్డు సభ్యులతో పాటు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీకి వచ్చే నిధులే కాకుండా ప్రభుత్వం నుండి వచ్చే నిధులు కూడా దుర్వినియోగ మయ్యాయని పంచాయతీ సమావేశాలలో తాము ప్రశ్నిస్తే కార్యదర్శి సమాధానం చెప్పడం లేదు అన్నది వారి ఫిర్యాదు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యేకు కూడా తెలిపారు. విచారణ జరిగిన తర్వాత కూడా నివేదిక ఇవ్వడానికి ఇంత ఆలస్యం ఎందుకు జరుగుతుందని వార్డు సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి నివేదికను బహిర్గతపరచి చర్యలు తీసుకోవాలని అవసరమైతే విజిలెన్స్ కమిటీకి అప్పగించాలని పాలకవర్గం కోరుతుంది.

విచ్చలవిడిగా ఎర్రమట్టి తవ్వకాలు

చింతలపూడి కాల్వ మట్టి తరలింపు

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలంలో భారీగా ఎర్ర గ్రావెల్ మట్టికి రెక్క లొచ్చి ఎగిరి పోతోంది. క్రింది స్థాయి నుంచి మండల స్థాయి వరకు రేవెన్యూ ఉద్యోగుల ఎవ్వరూ నోరు మెదపరన్నది నగ్న సత్యం. సాధారణంగా నల్ల మట్టి అయినా, ఎర్ర గ్రావెల్ అయినా తవ్వటానికి తరలించడానికి కొన్ని నిబంధనలు పాటించటమ్, అధికారుల అను మతులు తీసుకోవటం అవసరం. కానీ తాళ్ల పూడి మండలం లో మాత్రం మట్టి, ఇసుక ఈ రెంటి మీద అధికారుల నియంత్రణ ఏ మాత్రం కానరాదు. చింతల పూడి ఎత్తి పోతలకు చెందిన గట్లు వెంబడి మట్టిని తరలించేస్తున్నారన్న ఆరో పణలు వెల్లువెత్తుతుండగా, రాగోలపల్లి గ్రామం లో ఎత్తైన కొండను మిషన్లతో తవ్వేస్తున్నారు. అలాగే కలప కూడా భారీగా తరలిపోతోందని ఆప్రాంత ఎస్సీలు ఆరోపిస్తున్నా ఎవరు పట్టించు కోలేదని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక అధికారులు పట్టించుకోలేదని ఎమ్మెల్యేని ఆశ్రయించినట్లు సమాచారం. ఇసుకపై కూడా పర్యవేక్షణ కరవు, కాగా మండలంలోని ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద కూడా రెవెన్యూ పర్యవేక్షణ కరువైంది. టన్ను రూ.145 మాత్రం విక్రయించాల్సిన ఇసుక రూ.250కి పైగా అమ్ముతున్నప్పటికీ అధికారులు పట్టించుకోరు. స్టాక్ పాయింట్ల వద్ద పాటించాల్సిన నిబంధనలు పై ఎటువంటి రెవెన్యూ పర్యవేక్షణ కనబడదు.

శ్యాంబాబును కార్మికులు ఆదర్శంగా తీసుకోవాలి : ఇన్చార్జ్ కమిషనర్ సందీప్

విశాలాంధ్ర- కొవ్వూరు : మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు మీసాల శ్యాంబాబును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ గ్రంధి సందీప్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో భాగంగా కొవ్వూరు మున్సిపాలిటీకి చెందిన మీసాల శ్యాంబాబు ఉత్తమ కార్మిక అవార్డు లభించింది. రాజమండ్రిలోని ఆనం కళా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శ్యాంబాబు అవార్డు అందుకున్నారు.

ఎంఆర్‌పాలెంలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్"

విశాలాంధ్ర - కడియం : మధ్యతరగతి ప్రజల జీవితాలలో మార్పు తీసుకు రావడమే లక్ష్యంగా జీఎస్టీ లో సంస్కరణలు తెచ్చారని కడి యం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా కడియం మండలం, మాధవరాయుడు పాలెంలో ట్రాక్టర్ల మీద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు రూ.15 వేల వరకు ఆదా అవుతుంద న్నారు. ఇంటింటికి వెళ్లి జిఎస్టి తగ్గింపు వల్ల ప్రజలకు ఏ విధంగా లబ్ది చేకూరుతుందో అవగాహన కల్పించారు. కిరాణా సామగ్రి పై గతంలో ఉన్న శ్లాబ్ రేటు తగ్గించినట్లు మండల టిడిపి అధ్య క్షులు వెలుగుబంటి నాని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రఘుదేవపురం పాఠశాలకు స్వచ్ఛత పురస్కారం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో రఘుదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పిఎమ్ శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు ఎస్ఎస్ఎస్‌ఏలో జిల్లా స్థాయి విభాగంలో స్వచ్ఛ పాఠశాల అవార్డు పొందింది. ఈ అవార్డును పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్యామలాదేవి జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి చేతులు మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఐదు పాఠశాలలు ఈ పురస్కారానికి ఎంపిక అవ్వగా వాటిలో మా పాఠశాల ఉండడం హర్షణీయం అని అన్నారు. మా పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు ఏ మాత్రం తీసుకోకుండా వసతులు ఉన్నాయని అన్నారు. మా మా పాఠశాల విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. ఈ పురస్కారం రావడంలో మండల, జిల్లా అధికారుల కృషితో పాటు గ్రామస్తుల సహకారం కూడా ఉందని తెలిపారు. ఈ పురస్కారంతో మరింత బాధ్యత మా పై ఉందని దీనికి అనగుణంగా భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకునే విధంగా మా విద్యార్థులను, పాఠశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.

బాణసంచా షాపుల తనిఖీ

విశాలాంధ్ర - పెదపూడి : దీపావళి పండుగ నేపథ్యంలో నియోజకవర్గంలో బాణసంచా పరిశ్రమలు, గోడౌన్లు, విక్రయ కేంద్రాల్లో సంబంధింత అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బిక్కవోలు మండలంలో బాణసంచా షాపులను ఎస్ఐ, సిఐ, తహశీల్దార్, ఆర్ఐ, ఫైర్ ఆఫీసర్ సంయుక్తంగా తనిఖీ చేసి, అగ్నిమాపక పరికరాలు పనిచేస్తున్నాయో లేదో పరిశీలించారు. అదే విధంగా మంటలు చెలరేగినప్పుడు వాటిని ఆర్పడానికి నీరు, ఇసుక అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించారు. బాణసంచా తయారీ కేంద్రాలకు సంబంధించి పలు సూచనలు చేశారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర - పెదపూడి : పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు. మంగళవారం కైకవోలులో నిర్మించిన మార్కెట్ షెడ్ మనోజ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం రామాలయానికి మనోజ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డిఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్ పై వర్క్ షాప్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం కంప్యూటర్ అప్లికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్‌పై ఐదు రోజుల కార్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. "ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్ " అనే అంశంపై నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వర్క్ షాప్ సంస్థ టెక్నికల్ ట్రైనర్ ఎస్ వరప్రసాదరావు నేతృత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు పలు విలువైన సూచనలు, ప్రేరణాత్మక సందేశాలు అందజేశారు. ఈ వర్క్ షాప్ ప్రస్తుతం టెక్నాలజీ రంగంలో పెరుగుతున్న అవకాశాలను గురించి, కీలకమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్లు డా ఎస్ రమాశ్రీ, డా ఆదిరెడ్డి రమేష్, విభాగాధిపతి డా ఎం వంశీకృష్ణ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తిపై దాడి

భారత రాజ్యాంగం పై దాడిగా భావించాలి

- జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పల కొండ

విశాలాంధ్ర - సామర్ల కోట : సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాది అడ్వకేట్ దాడి చేయడానికి నిరసనగా జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో దాడి పై నిరసన వ్యక్తం చేసి సుప్రీం ప్రధాన న్యాయమూర్తి పై దాడి భారత రాజ్యాంగంపై దాడిగా భావించి రాజ్యాంగానికి రక్షణ కల్పించాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు నూతలపాటి అప్పల కొండ మాట్లాడుతూ కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఒక దళిత మేధావి ఎదిగి నందుకు మతోన్మాదులు సహించలేకపోతున్నారని అందులో భాగంగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేశారని ఈ దాడి భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై దాడి చేసినట్లుగా భావిస్తున్నామని అప్పల కొండ అన్నారు. ఒక సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై ఇలాంటి దుశ్చర్య పాల్పడ్డారంటే ఇక సామాన్య దళితులకు ఏ రక్షణ ఉంటుందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. వెంటనే మత ఉన్మాది అడ్వకేట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే ప్రధానమంత్రి స్పందించాలని, భారత ప్రభుత్వం ఈ దుచర్యను ఖండించాలని, ప్రజాస్వామిక వాదులు అన్ని రాజకీయ పార్టీ రాజకీయ నాయకులు ఈ దాడిని ఖండించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవా హక్కుల పరిరక్షణ సంఘం కార్యదర్శి కుంచె నానిబాబు, అప్పారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాలో కొబ్బరి ముడిసరుకు ఆధారిత తయారీకి

అవకాశాలు మెండు : కలెక్టర్ మహేష్

విశాలాంధ్ర - అమలాపురం, అంబాజీపేట : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లాలో కొబ్బరి ముడి సరు కు ఆధారిత కొబ్బరి పీచు, కొబ్బరి తాళ్లు తయారీకి అవకా శాలు మెండుగా ఉన్నాయని ఆ దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక మాచవరం గ్రామంలో అం బటి భూలక్ష్మి శ్రీ రాజరాజేశ్వరి క్వాయర్ పరిశ్ర మను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్వాయర్ పరిశ్రమల స్థాపనకు రాయితీల ద్వారా ప్రోత్సహించి స్థానిక ప్రజానీకానికి జీవనోపాదులు మెరుగుపరచాలని అధికారులు ఆదేశించారు. కొబ్బరి డొక్కల నుండి పీచు తయారీ, అలాగే పీచు నుండి తాళ్లు తయారీ ప్రక్రియ గురించి వివరాలను ఆయన నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొబ్బరి డొక్కల నుండి పీచు తయారీ, పీచు తయారీకి ముందుగా ముదురు కొబ్బరి డొక్కలను సేకరిస్తారని డొక్కలను యాంత్రిక పరికరాల ద్వారా ఫైబర్‌ను వేరు చేస్తా మని నిర్వాహకులు తెలిపారు. వేరు చేసిన ఫైబర్‌ను బాగా ఉతికి, ఎండబెట్టి, ఉత్ప త్తులను తయారు చేస్తారని జిల్లా కలెక్టర్ వారికి వివరించారు. సిద్ధ మైన ఫైబర్ (పీచు)ను యంత్రం లేదా చేతితో యార్న్ (నూలు) లా తిరిగే పరికరాల్లో వేసి నూలుగా తయారు చేసి, తాడు తయారీ యంత్రం ద్వారా తయారు చేసిన తాడును అవసర మైన పరిమాణం లో కట్ చేస్తా రన్నారు. ఈ తాళ్లు పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలకు ఉపయోగిస్తారని నిర్వాహ కులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్, తహశీల్దార్ జి చిన్నబాబు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ముందుంటా : ఎంపీ తంగేళ్ల ఉదయ్

విశాలాంధ్ర - సామర్లకోట : పట్టణ పరిధిలోని బలుసులపేట వద్ద రూ.21 లక్షలతో పునర్నిర్మించిన అల్లూరి సీతారామరాజు పార్కును , రూ.20 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని మంగళవారం కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబులతో కలిసి ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ముందుగా పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం సీతారామరాజు పార్కును ప్రారంభించి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు పూలదండలు వేశారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అభివృద్ధికి సహకరించేందుకు ముందు ఉంటానని ఎంపీ అన్నారు. ఎక్కడ తగినన్ని నిధులు లేకపోయినప్పటికీ పెద్దాపురం ఎమ్మెల్యే రాజప్ప నియోజకవర్గంలో మాత్రం నిధుల వరద పారుతుందని అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయనకి ఎప్పుడూ మా సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ అన్నారు. శాసనసభ్యులు చినరాజప్ప మాట్లాడుతూ బలుసులపేట బాగా వెనకబడిన ప్రాంతంగా ఉండేదని ఇప్పుడు తహశీల్దార్ కార్యాలయం, సీతారామరాజు పార్క్ అభివృద్ధి, ఎస్సీ కమ్యూనిటీ హాలు రావడంతో బలుసులపేట రూపురేఖలు మారిపోయాయని అన్నారు. డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, మున్సిపల్ ఛైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, స్థానిక కౌన్సిలర్ నేతల హరిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కాళ్ల రవీందర్, అందుగుల జార్జ్ చక్రవర్తి తది తరులు మాట్లాడగా మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మహిళా సంఘాల సీఆర్పీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

సీజేపై దాడికి నిరసనగా

రాజోలు బార్ అసోసియేషన్ విధుల బహిష్కరణ

విశాలాంధ్ర - రాజోలు, అమలాపురం : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడికి నిరసనగా మంగళవారం రాజోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. దోషిని కఠినంగా శిక్షించాలని, న్యాయ వ్యవస్థను, రాజ్యాంగాన్ని కాపాడాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వైవిఎస్ ఏ నాయుడు, చింతా ప్రసాద్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఏఎల్ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, సీనియర్ న్యాయవాదులు పొన్నాడ సూర్యరావు, జాలెం భాస్కర రావు, మామిడిశెట్టి సాయిబాబు, స్టాలిన్, శోభాలత, ఉమా పాల్గొన్నారు.

శక్తి వంతమైన కుటుంబానికి

బలమైన పునాది మహిళ

విశాలాంధ్ర - రాజోలు : శక్తి వంతమైన కుటుంబానికి బలమైన పునాది ఆరోగ్యవంతమైన మహిళ అని మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ సుజాత రాణి అన్నారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలను మంగళవారం బి సావరం అంగన్వాడీ కేంద్రం-2 వద్ద రాజోలు ఐసీడీఎస్ సీడీపీఓ సిహెచ్ ఇందిర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ సుజాత రాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. స్థూలకాయ నివారణకు చెక్కెర, నూనె వాడకం తగ్గించాలని అన్నారు. గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం గురించి, తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడియం రమాదేవి పూర్ణచంద్ర రావు, ఉప సర్పంచ్ రావూరి నాగబాబు, సొసైటీ అధ్యక్షుడు పెచ్చెట్టి శ్రీనివాస్, సూపర్ వైజర్లు సరస్వతి, హైమావతి, మున్నీస, చంద్రకళ, సరోజిని, విజయ భారతి, అంగన్వాడి కార్యకర్త బి సబిత పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణకు విద్యార్థులలో చైతన్యం అవసరం

- ఎన్ రామచంద్రరావు, జిల్లా అటవీ అధికారి

విశాలాంధ్ర - కాకినాడ : జాతీయ వన్యప్రాణి వారోత్సవం-2025 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో వివేకానంద పార్క్‌లోని శాఖ గ్రంథాలయములో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అటవీ అధికారి ఎన్ . రామచంద్ర రావు మాట్లాడుతూ వన్యప్రాణులు ప్రకృతి సమతౌల్యానికి జీవం పోసే భాగాలు అని, వాటిని కాపాడకపోతే మన భవిష్యత్తు సురక్షితం కాదని అన్నారు. పాఠశాల స్థాయిలోనే ప్రతి విద్యార్థి ఒక చెట్టు నాటడం, ఒక ప్రాణిని కాపాడే మనసు ఉండడం అవసరమని సూచించారు. కోరింగా వన్యప్రాణి అభయారణ్య ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ అటవీ సంపద కేవలం ప్రభుత్వ సొత్తు కాదు, ప్రజల ఆస్తి. వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ అవగాహన కార్యక్రమాలు పాఠశాలల్లో నిరంతరం కొనసాగాలని, విద్యార్థుల ప్రతిభ ఎంతో ప్రశంసనీయం అని తెలిపారు. శాఖ గ్రంథాలయ పరిపాలనాధికారి ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన కేంద్రాలే కాకుండా పర్యావరణ చైతన్య వేదికలుగా మారాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో జిల్లాలోని 84 పాఠశాలలు, కళాశాలల నుంచి 628 మంది విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్యక్రమంలో అటవీ అధికారులు నాగార్జున , వీరభద్రరావు, సిద్ధార్థ ఉపాధ్యాయులు చలపతి, వి శ్రీనివాస్, విద్యా ర్థులు, తల్లితండ్రులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థపై దాడికి నిరసనలు

విశాలాంధ్ర - పిఠాపురం : సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి పై చెప్పు విసిరిన సంఘటనకు నిరసనగా మంగళవారం న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, ట్రెజరర్ గౌతు రాజా, లైబ్రరీ సెక్రటరీ గుదిమెళ్ళ భాస్కరాచార్యులు, సీనియర్ న్యాయవాదులు ఎస్ఎం అలీ, కెఎస్ఆర్ భాస్కర్, కొంగు నూకరాజు, వేలంగి వెంకటేష్ పిల్లి రవికుమార్ మహిళా న్యాయవాదులు లక్ష్మి పాల్గొన్నారు. అంతకుముందు రథాల పేట వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి న్యాయవాదులు, ఏవైఎం సభ్యులు ప్రజా సంఘాల నాయకులు పూల పూలమాలలు వేసి నివాళులర్పించి, ధర్నా నిర్వహించారు. ఈ ఘటన సుప్రీంకోర్టు పైనే కాకుండా న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా న్యాయవాదులు భావిస్తున్నారని తెలిపారు. బయట సమాజంలో ఉన్న పరిస్థితి సోమవారం కోర్టులో జరిగిన సంఘటన అద్దం పడుతుందన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి నిందితుడిని అతను వెనకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమెళ్ళ భాస్కరాచార్యులు, ఐలు పిఠాపురం అధ్యక్షులు కొంగు నూకరాజు, న్యాయవాదులు వేలంగి వెంకటేష్, దల్లి శ్రీనివాస్, కాళి విజయ్ కుమార్, పెదపాటి రాజేష్, పిల్లి రవికుమార్, గుబ్బల సత్యనారాయణ, పింజరపు లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు శాఖ నాగేశ్వరరావు, బాబురావు, గుల్ల సత్యనారాయణ, మాత నాగేశ్వరరావు, యాల సత్తిరాజు, శాఖ రామకృష్ణ, ఏవైఎం అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అమలా పురం : భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని దళిత హక్కుల పోరాట సమితి తీవ్రం గా ఖండించింది, దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్య దర్శి మోకా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. న్యాయవ్యవస్థ దేశ ప్రజాస్వా మ్యానికి

ప్రధాన స్తంభం. ఆ వ్యవస్థకు నేతృత్వం వహి స్తున్న గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగ డం అత్యంత దురదృష్టకరమని, ఇది దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దాడిగా యావత్ దేశం భావిస్తుంద న్నారు. మేము ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దాడి చేసిన వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకో వాలని కేంద్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నాము. దేశ ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా ప్రతి ఒకరు కోరుకోవాలని మోకా శ్రీనివాసరావు కోరారు.

పెద్దాపురంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ధర్నా

సనాతన ధర్మానికి అవమానం జరిగిందన్న పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాద అడ్వకేట్ ఒకరు కోర్టులో అందరూ చూస్తుండగానే చెప్పు విసరటం అత్యంత దుర్మార్గమైన చర్య అని పెద్దాపురం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పెద్దాపురం మున్సిపల్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు జ్యోసుల కృష్ణ బాబు మాట్లాడుతూ దేశంలో నెలకొన్న దుస్థితికి ఈ సంఘటన అద్దం పడుతున్నదని అన్నారు. మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటి వరకు ధ్వంసం చేస్తూ వచ్చారని, ఇప్పుడు బహిరంగంగా సనాతనధర్మ పరిరక్షణ పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే చెప్పు విసరటం రాజ్యాంగానికి, దేశ ప్రజలకు అవమానమని అన్నారు. బళ్లమూడి సూర్యనారాయణ, ఎండి ముక్తార్ అలీలు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించాల్సిన అవసరం లో రాజ్యాంగాన్ని నాశనం చేయడం దుర్మార్గం అని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుల్ని వ్యక్తులకు ఆపాదించడం హోం మినిస్టర్ దగ్గర నుండి ప్రారంభమైందని ఇప్పుడు దాడులు దాకా వచ్చిందన్నారు. సనాతన ధర్మం పేరుతో ప్రచారం చేస్తున్న పవన్ కళ్యాణ్ దీన్ని బలపరుస్తారా వ్యతిరేకిస్తారా కూడా చెప్పాలని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అరికట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎండి ముక్తర్ అలీ, ఎండి ఆశిక్ అలీ, సయ్యద్ అబ్దుల్ ఖాదర్, ఎండి రిజ్వాన్, ఎండి మహబూబ్ షరీఫ్, సిఐటియు నాయకులు టివిఎల్ పద్మ, సావిత్రి, నీలపల సూరిబాబు, శ్రీనివాస్, కృష్ణ, నరసింహామూర్తి, మరిడియ్య, గునురి రమణ, తైనాలా శ్రీను,

వడ్డి సత్యనారాయణ, దుర్గ శ్రీనివాస్, కూనిరెడ్డి అరుణ, సుబ్బలక్ష్మి, అంజలి, అనూష తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కాకినాడ : భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. దాడిని నిరసిస్తూ మంగళవారం కాకినాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు మాట్లాడుతూ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి పృథ్విరాజ్ మాట్లాడుతూ ఈ దాడి న్యాయవ్యవస్థ పై జరిగిన దాడిగా అభివర్ణించారు. దీనిపై భారత రాష్ట్రపతి ప్రధానమంత్రి దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాది పి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇటువంటి ఘటనల వల్ల న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుంద న్నారు. ఐఎల్ఏ జిల్లా ఉపాధ్యక్షులు కోలా శ్రీహరి రావు మాట్లాడుతూ న్యాయవాద రక్షణ చట్టాన్ని కేంద్రం తక్షణం ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పిల్లి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ వసంత కుమారి కుంచే శ్రీహరి జేవి రమణ, వెంకట శివరామ కృష్ణ, సరోజ బండి నరేంద్ర, దివ్యశ్రీ, ఎన్ సంజీవ్ కుమార్, స్వామి ముఖేష్, కుటుంబరావు, పివి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ధర్నా

విశాలాంధ్ర - కరప : మండల రెవెన్యూ కార్యాలయం వద్ద మంగళవారం ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలని, దహన సంస్కార ఖర్చుల కింద 20 వేల రూపాయలు ప్రభుత్వం అందించాలని, ఏఎన్ఎం జిఎన్ ఎంలుగా శిక్షణ పొందిన ఆశలకు పర్మినెంట్గా ఉద్యోగాలు ఇవ్వాలని, జిల్లా కేంద్రాలకు రివ్యూల నిమిత్తం పిలిచినప్పుడు టిఏడిఏలు అందించాలని, ప్రభుత్వ సెలవులు అన్ని వర్తించే విధంగా ఆశ వర్కర్లకు సెలవులు ప్రకటించాలన్నారు. ప్రభుత్వం సెల్ ఫోన్లతో సర్వే చేయిస్తూ ఉండడం వలన నెట్వర్క్ పనిచేయక సిమ్లో బ్యాలెన్స్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఇటువంటి ఇబ్బందులు అన్ని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని వివిధ డిమాండ్లతో ఆశ వర్కర్లు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఈశ్వరి, పద్మ, ఎం నాగరత్నం, ఆర్ వెంకటలక్ష్మి, రత్నకుమారి, ఏ అహిల్య, అనంతలక్ష్మి, వర్కర్లు పాల్గొన్నారు.

యువకుడి హత్య కేసులో ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర - పెద్దాపురం : ఈనెల రెండవ తేదీన ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని పెద్దాపురం డీఎస్పీ దంతులూరి శ్రీహరిరాజు తెలిపారు. ఈ సందర్భం గా తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ శ్రీహరిరాజు మాట్లాడుతూ తుని లోని రైల్వే ఫ్లై ఓవర్ వంతెన కింద గుర్తు తెలియని వ్యక్తి హత్యకు గురైన సమాచారం అందుకున్న మీదట ఘటన స్థలానికి తమ సిబ్బందితో చేరుకున్నామన్నారు. సదరు వ్యక్తిని కొట్టి చంపినట్లు ఆనవాళ్లు ఉండటంతో హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు ఈ ఘటన జరిగి ఉంటుందని భావించి చుట్టుపక్కల దుకాణాలకు ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను కూడా క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. మృతుడు సర్పీపట్నం మండలం ఎరకన్నపాలెంకి చెందిన తానార అప్పలనాయుడుగా గుర్తించామని, బొడ్డు సురేష్, తర్రా ప్రసాద్లు అప్పలనాయుడు వద్ద ఉన్నసెల్ ఫోన్, నగదు కోసం ఆశపడి ఇనుపరాడ్తో తలపై బలంగా కొట్టడంతో అప్పలనాయుడు మృతి చెందాడన్నారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

పని గంటలు పెంచుతూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్రంలోని కూటం ప్రభుత్వం కార్మికుల యొక్క పని గంటలు పెంచుతూ రాష్ట్ర శాసనసభ తీర్మానం చేయడానికి నిరసిస్తూ సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, కౌలు, సంఘాలు మంగళవారం అమలాపురం గడియారం సెంటర్ వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం మాల మహానాడు పౌర హక్కుల సంఘం కేవీపీఎస్ సంఘాలు మద్దతుగా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎం వెంకటేశ్వరరావులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, దళిత సంఘాల నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని అనేక పోరాటాల ఫలితంగా రక్తాన్ని చిందించి 18 గంటల పని దినాన్ని ఎనిమిది గంటల పని దినాలుగా పోరాడి సాధించుకున్నారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యొక్క ఒత్తిడికి లోనై ఎనిమిది గంటలు ఉన్నపని గంటలను 13 గంటలకు పెంచుతూ తీర్మానం చేయడం కార్పొరేట్ కంపెనీలకు మేలు చేకూర్చే విధంగా మానవశ్రమను దోపిడీ చేసేందుకు ఈ పని గంటలు పెంపు జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై రోజురోజుకీ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాత్రిపూట కూడా మహిళలతో పని చేయించే కుట్రకు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్షణం పనిగంటలు పెంచిన అసెంబ్లీ తీర్మానాన్ని ఉపసం హరించుకోవాలని లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పథంలో వలసపాకల పంచాయతీ

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ఎమ్మెల్యే పంతం నానాజీ వారి చొరవతో అభివృద్ధి పథంలో వలస పాకల గ్రామపంచాయతీ ముందుకు వెళుతుంది అని పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎండిఓ పసుపులేటి సతీష్ అన్నారు. స్థానిక వలస పాకల గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన గ్రామసభ జరిగింది. ఈ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్ పసుపులేటి సతీష్, జనసేన సీనియర్ నాయకులు హైకోర్టు న్యాయవాది సలాది శ్రీనివాస్ బాబు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు జీని శ్రీనివాస్, సెక్రెటరీ పండు నాయుడు, టిడిపి నాయకులు తాతపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నేత సలాది శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ మా వలసపాకల గ్రామపంచాయతీకి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సర్పంచ్కి చెక్ పవర్ ఇవ్వాలని కోరారు. టిడిపి నాయకులు తాతపూడి రామకృష్ణ మాట్లాడుతూ మా పంచాయతీ పరిధిలో ఉన్న కొన్ని ఫ్యాక్టరీలు మా గ్రామంలో ఉన్న వారికి ఉద్యోగాలు కల్పించడం లేదని దీనిపై వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంపీడీవోను కోరారు. అనంతరం ఎంపీడీవో సతీష్ మాట్లాడుతూ గ్రామ సభలో పలు ప్రజా సమస్యలు ప్రజాప్రతినిధులు నా దృష్టికి తీసుకురావడం జరిగింది అని తక్షణమే ఎమ్మెల్యే నానాజీ వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం జనసేన నాయకులు పేపకాయల చంద్రశేఖర్ 30 మంది పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, టవల్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేపకాయలు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏటా పారిశుద్ధ్య కార్మికులకు సహకారం అందించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని గ్రామం అభివృద్ధి చెందాలంటే పరిశుభ్రత ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోనేటి రామకృష్ణ, పి గౌతమ్, చల్మాజీ, కూటమినాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకుడిగా డాక్టర్ యర్రంశెట్టి

విశాలాంధ్ర - మామిడికుదురు : ఉన్నత విద్యా విభాగంలో జాతీయ ఉత్తమ అధ్యాపకుడిగా మామిడికుదురు మండలం మొగలికుదురు గ్రామానికి చెందిన ఎలక్ట్రానిక్స్, ఫిజిక్స్ అధ్యాపకుడు డాక్టర్ విజయ్ సత్య ప్రసాద్ యర్రంశెట్టి ఎంపికయ్యారు. అంతర్జాతీయ సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్ సంస్థ కార్యదర్శి టి క్రాంతికుమార్ నుంచి తనకు ఎంపిక పత్రం అందినట్లు ఆయన చెప్పారు. ఈ నెల 12వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ అధ్యాపకుడు పేరుతో అవార్డును అందుకోవాలని ఆయనకి ఆహ్వానం అందిందన్నారు. డాక్టర్ యర్రంశెట్టి విద్యా ప్రయాణం బహుళ విషయ పరిజ్ఞానంతో ఉన్నత విద్య పట్ల నిబద్ధతను ప్రతిబింబించడం వల్ల ఈ అవార్డుకి ఎంపిక చేసి నట్లు ఎంపిక పత్రంలో తెలియజేశారు. ఆయన ఎలక్ట్రికల్ అప్లయెన్సెస్, నానోమెటీరియల్స్, ఎలక్ట్రిసిటీ, మాగ్నె టిజం, ఎలక్ట్రానిక్స్, మోడరన్ ఫిజిక్స్, ఎలిమెంట్స్ ఆఫ్ మోడ రన్ ఫిజిక్స్, ఎన్విరాన్మెంటల్ స్టడీస్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, వేవ్ ఆప్టిక్స్, క్వాంటం మెకానిక్స్, డిజిటల్ ప్రిన్సిపల్స్ వంటి సబ్జెక్టులను కవర్ చేస్తూ అనేక అకడమిక్ పాఠ్యపుస్తకాలకు రచయితగా ఉన్నారు. ఆయన చేసిన కృషికి ఇప్పటి వరకు ఉగాది పురస్కార్ (2017), ఉత్తమ ప్రొఫెసర్ అవార్డు (ఇండియన్ గ్లోరీ, న్యూఢిల్లీ, 2021) ఉత్తమ హెచ్ఓడీ అవార్డు (ఐఎన్ఎస్సీ, 2023) అవార్డులను అందుకున్నారు.

జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై దాడిని నిరసిస్తూ
నేడు వామపక్షాలు ఆందోళన

– సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర – భీమవరం : భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై దాడిని ఖండిస్తూ ఈరోజు ఉదయం 9.30 గం టలకు భీమవరం పాత బస్టాండ్ రోడ్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన కార్యక్ర మానికి యావత్ ప్రజానీకం, సీపీఐ, ప్రజా సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు విజ్ఞప్తి చేశారు.

వేసవి నీటి ఎద్దడి నివారణకు 20 హెచ్‌పీఐ మోటార్లు ఏర్పాటు

విశాలాంధ్ర – ఏలూరు : రాబోయే వేసవికాలంలో ఏలూరు నగర ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్తగా అమరుస్తున్న 20 హెచ్‌పీ మోటర్లు పనులు పరిశీలించామని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, మున్సిపల్ ఎంఈ ఈ.ప్రదీప్ తెలిపారు. మంగళ వారం మున్సిపల్ ఇంజనీర్ ఈ.సురేంద్రబాబు, ఎలక్ట్రికల్ డిఈ నారాయణ రావుతో కలిసి దెందులూరు సమీపంలో ఉన్న గోదావరి జలాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పెదబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో రానున్న వేసవి కాలంలో ఏలూరు నగర ప్రజలకు మంచినీటి కొరత లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గడచిన వేసవి కాలంలో అనేక కారణాలతో నగర ప్రజలకు గడచిన వేసవి కాలంలో తాగునీటిని సరఫరా చేయగలమా లేదా అనే ఆందోళనకు గురయ్యామని పెదబాబు తెలిపారు. అయితే శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ఏలూరు ప్రజల మంచినీటి సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడంతో అప్పటికి ఆ సమస్య పరిష్కారం అయిందన్నారు. రాబోయే వేసవికాలంలో అటువంటి పరిస్థితులు రాకూడదనే ఉద్దేశంతో ముందు జాగ్రత్త చర్యలుగా సొంతంగా కొనుగోలు చేసిన 20 హెచ్పి మోటార్లను అమర్చుతున్నట్టు మున్సిపల్ ఇంజ నీర్ సురేంద్రబాబు, ఎలక్ట్రి.కల్ డిఈ నారాయణరావు, కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు, పాము శామ్యూల్, ఈదుపల్లి పవన్ తదిత రులతో కలిసి పనులను పరిశీలించామని ఎస్ఏంఆర్ పెదబాబు తెలిపారు.

ఆధునిక సమాజానికి ఆదర్శం వాల్మీకి మహర్షి

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో గొప్ప పేరు కలిగిన వ్యక్తి అని, ఆ కారణంగానే ఆయనను సం స్కృత భాషకు ఆదికవిగా గుర్తిం చారని జిల్లా ఎస్పీ డి.నరసింహ కిశోర్ అన్నారు. వాల్మీకీ మహర్షి జయం తిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్.పి. మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణ మహాకావ్యాన్ని లిఖించి అందరి హృదయాల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్నారని, ఆధునిక సమాజానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ బి ఎం మురళి కృష్ణ , అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఏ.వి సుబ్బరాజు , డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని వాల్మీకి మహర్షికి నివాళులర్పించారు.

అడిషనల్ ఎస్సై సత్యనారాయణ సేవలు ప్రశంసనీయం



విశాలాంధ్ర – తాళ్ళరేవు : తాళ్ళరేవు, కోరంగి అడిషనల్ ఎస్సై సత్య నారాయణ సేవలు ప్రశంసనీయ మని పలువురు అభినందించారు. మంగళ వారం స్థానిక సూర్య భాస్కర కళ్యాణ మండపంలో కోరంగి ఎస్సై పి సత్యనారా యణ ఆధ్వర్యంలో ఎడిషనల్ ఎస్సై ఆచంట సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, పోలీ సులు, అభిమానులు, ఆచంట సత్యనారాయణ, సత్యవేణి దంపతులను ఘనం గా సత్కరించి ఆయన సేవలను పలువురు అభినందించారు. పోలీస్ శాఖలో సత్యనారాయణ సుమారు 40 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో పనిచేసి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టేకుమూడి లక్ష్మణ రావు, కుడుపూడి శివన్నారాయణ, పొన్న మండ రామలక్ష్మి, అత్తిలి బాబు రావు, వాడ్రేవు వీరబాబు, వేగేసిన భాస్క రరాజు, కొత్తూరు కాశి ఈశ్వరుడు, వాకపల్లి చిరంజీవి, జక్కల ప్రసాద్, మల్లాడి వరదరాజు, సామా ప్రదీప్ పాల్గొన్నారు.

టపాసుల అమ్మకాలలో నిబంధనలు పాటించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర – భీమవరం : జిల్లాలో దీపావళి టపాసులు తయారీ, అమ్మకాల్లో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిబంధనల మేరకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికా రులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో దీపావళి టపాసులు తయారీ, అమ్మకాలకు తీసుకోవాల్సిన ముందస్తు చర్య లపై కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా వివిధ శాఖల అధికారు లతో కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండు గలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా అధికారులు ముందస్తు చర్యలను చేపట్టాలని ఆదేశించారు. లైసెన్సు లేకుండా ఏ విధ మైన టపాసులు తయారుచేసిన, అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో లైసె న్సులు పొంది ప్రస్తుతం రెన్యువల్ కానీ మందు గుండు సామాగ్రి తయారీ షెడ్లను క్షేత్రస్థాయిలో పోలీస్, రెవెన్యూ శాఖలు విధిగా తనిఖీచేసి, ధ్రువీ కరించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా దీపావళి టపాసులు అమ్మకాలు నిర్వహించే షాపులపై చర్యలు తప్పవని, షాపులలో మందు గుండు సామాగ్రి విక్ర యించేందుకు సహాయంగా పిల్లలను, బాల కార్మికు లను వినియోగిస్తే నిబంధనల మేరకు చర్యలు తీవ్రం గా ఉంటాయన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అధి కారులను హెచ్చరించారు. ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ నిబంధనల మేరకు దీపావళి టపాసుల షాపులను నిర్వహించాలని, తనిఖీల్లో లోటు పాట్లు ఉంటే చర్యలు తీసుకోంటామని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, బి.శివన్నారాయణ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమా రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, ఆర్డీఓలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, దాసి రాజు, ఎస్.బి సిఐ వి వి ఎన్ సత్యనారాయణ, డిపిఓ రామనాథరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీస్ జి.స్వాతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎనలిస్ట్ సి హెచ్ తేజస్వి, భీమవరం సహాయం మున్సిపల్ కమిషనర్ రాంబాబు, జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ వై.వి జానకిరామ్, అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ వి.వి.నాగరాజరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర – జగ్గంపేట : వ్యవ సాయ శాఖ అధికారులు ప్రతి ఎకరం సాగుభూమిని, సాగు చేయని భూమిని కూడా ఈ పంటలో నమోదు చెయ్యాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అయితే ఇంకా కొన్ని గ్రామం లో పంట నమోదు నత్తనడకన సాగు తుందని, పంట కావలసిన ఎరువులు, విత్తనాలు, కొను గోలు కేంద్రాలు మొదలగునవి అంచనా వెయ్యటానికి పంట నమోదు తప్పనిసరి అని జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ పేర్కొ న్నారు. డివిజన్లోని నాలుగు మండలాల్లో కొన్ని గ్రామా ల్లో రైతులు స్పందించకపోవడమే, సిబ్బంది కొత్తగా బదిలీ పై రావటమే, సర్వే నెంబర్లు సరిచేయకపోవడం వంటి కారణాలతో పంట నమోదు ఆలస్యమైంది ఇంత వరకు జగ్గంపేట సబ్ డివిజన్లోని (85%), పంట నమోదు పూర్తయింది. ముందుగా వరి పంట నమోదుపై దృష్టి పెట్టమని అందుకే మొత్తం డివిజన్లో వరి 29,625 ఎకరాలకు 26,949 ఎక రాలు (90%) నమోదయిం దని తెలిపారు. ఇందులో జగ్గంపేట మండలంలో జె కొత్తూరు, రాజపూడి, నరేం ద్రపట్నం గ్రామాల్లో నమో దు తక్కు వగా ఉంది గండేపల్లిలో మురారి, సింగరం పాలెం తక్కువగా నమోదయింది పత్తిపాడు, ఏలేశ్వరం మండలాల్లో నమోదు బాగా జరిగిందన్నారు. గండే పల్లి మండలంలో మంగళవారం గద్దె శివరాం కుమార్ అనే రైతు కేఎన్ఎమ్ 12368 సన్నారకం సుమారు 20 ఎకరాలు మిషన్ కోత జరిపించారు. అందువలన రైతు లు సిబ్బందికి పంట నమోదుకు సహకరించి త్వరి తగ తిన పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఏర్పాటు చేస్తున్నట్లు సిబ్బందికి శిక్షణ తరగతులు జరుగుతున్నట్లు తెలిపారు.

మరోసారి ఐక్యత చాటుకున్న ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్

విశాలాంధ్ర – కడియం : మరోసారి తమ ఐక్యతను చాటి న రాజమండ్రి రూరల్ బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ సభ్యులకు, యూనియన్ అధ్య క్షులు ఆదిమూలం సాయిబాబా అభి నందనలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ లోని ఒక ఏజెంట్ మిత్రుడు ఇమ్మంది నరేష్ అనా రోగ్యంతో బాధపడుతున్నారని, డాక్టర్లు ఏడ మ కాలు తీసివేయాలని చెప్పారని, అయితే భీమ వరంలో డాక్టర్లు కృషితో కాలు తీయకుండా ఎడమ కాలి వేలు తీసి బాగుచేసారని, కానీ ఈ ఆపరేషన్‌కు రూ.10 లక్షలు ఖర్చు అయినట్లు తెలిసి, ఏజెంట్లు స్పందించిన తీరు ఆదర్శనీయమన్నారు. ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహ యనిధి నుంచి రూ. 8 లక్షలు శాంక్షన్ అయినట్లు తెలిపారు. ఏజెంట్స్ యూని యన్ సభ్యులు 25 వేల రూపాయలు సేకరించి బాధిత ఏజెంట్‌కు అందజేసిన వారం రోజు ల వ్యవధి లో రెండుసార్లు స్పందించిన ఏజెంట్స్ యూనియన్ తమ ఐక్యతను చాటుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఐ రవి, ట్రెజరర్ యర్నాగుల రామ్ మోహన్, మట్టా సత్యనారాయణ, కొత్త సత్య నారాయణ, కోన సతీష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కొవ్వూరు బస్‌డిపోకు స్వచ్ఛాంధ్ర అవార్డు



విశాలాంధ్ర – కొవ్వూరు : స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛభారత్ అవార్డ్స్ 2025లో కొవ్వూరు ఆర్టీసీ డిపో ద్వితీయ బహుమతి రావడం ఎంతో సంతోషాన్ని కలిగిం చిందని, గత ఆర్టీసీ డిఎం వైవివిఎన్‌కుమార్ అన్నారు. సోమవారం విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా వైవివి ఎన్ కుమార్ అవారు ్డను అందుకొని మంగళ వారం కొవ్వూరు ఆర్టీసీ డిపోకు వచ్చిన ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛభారత్ అవార్డ్స్ 2025లో రెండవ బహుమతికి ఎంపిక కావడంలో కొవ్వూరు ఆర్టీసీ డిపో కార్మికుల సమిష్టి కృషి అని అన్నారు. డిపోలోని అన్ని శాఖల అధికారులను సమన్వయపరిచి డిపో అభివృద్ధికి సమిష్టిగా కృషి చేశామని, అవార్డు అందుకోవడంలో ఆర్టీసీ కొవ్వూరు డిపో ఉద్యోగులందరూ కారణమని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఓఎన్‌జీసీ పైప్ లైన్ లీకేజ్ ఘటనపై కలెక్టర్‌ను కలిసిన దాట్ల, మల్లాడి

విశాలాంధ్ర – తాళ్ళరేవు : గత ఆగస్టు 22వ తేదీ దరియాలతిప్ప సమీపంలో జరిగిన పైపులైన్ లీకేజీ జరిగి మంటలు చెలరేగిన ఘటనలో భైరవ పాలెం, చుట్టుప్రక్కల గ్రామాల్లో ప్రజలు భయభ్రాం తులు గురికావడం ఆయిల్ లీకేజీ సముద్రంలో కల వడం వల్ల మత్స్య సంపదకు నష్టం జరగడం వంటి సమస్యలపై కాకినాడ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లిన విషయమై జిల్లా కలెక్టర్ డా జాయ్ అధ్య క్షతన సైంటిస్ట్ టీమ్‌ను ఏర్పాటు చేయడమైనదనీ ఈ విషయమై లోతైన పరిశీలన చేసి త్వరితగతిని నివేదికని ఓఎన్‌జీసీ వారికి సమర్పించి జరిగిన నష్టానికి తగు నష్ట పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ ముమ్మిడి వరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు తెలియ చేశారు. ఈ సమావేశంలో పాండిచ్చేరి మాజీ మంత్రివర్యులు మల్లాడి కృష్ణారావు, జిల్లా కాకినాడ కలెక్టర్, సైంటిస్టుల బృందం, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గౌతమ్

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ గుర్రం గౌతమ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆయన మిత్రబృందంతో కలిసి శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - దేవరపల్లి :దేవరపల్లి జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య ధ్యాన మందిరంలో ఆశ్వీజ పూర్ణిమ సందర్భంగా మంగళవారం సౌందర్యలహరి శివానందలహరి మూక పంచశతి పారాయణ చేశారు ఉదయం ఒకే పానిపట్టంపై గల విఘ్నేశ్వరుడు జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యులు మహాలక్ష్మి సరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య ధ్యాన మందిరం కమిటీ ప్రధాన కార్యదర్శి తోట సత్యనారాయణ మాట్లాడుతూ ఆశ్విజ మాసం పౌర్ణమి సందర్భంగా అభిషేకాలు పూజలు నిర్వహించామని తెలిపారు ప్రతి పౌర్ణమికి ఆదిశంకరాచార్యులకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జగద్గురు ఆదిశంకరాచార్యులు భారతదేశం అంతా పర్యటించి నాలుగు చోట్ల పీఠాలు ఏర్పాటు చేశారని తెలిపారు ఒక్కొక్క పీఠానికి ఒక్కొక్క వేదాన్ని ప్రమాణకంగా తీసుకున్నారు ఈ కార్యక్రమంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్య ధ్యాన మందిరం మహిళా కమిటీ సభ్యులు ఉప్పలపాటి పద్మావతి కరుటూరి సత్యవాణి వెలగా సుబ్బలక్ష్మి ముళ్ళపూడి వెంకటరమణ గద్దె మురళి కుమారి చిర్రపూరి సుబ్బలక్ష్మి గద్దె మురళి కుమారి వెలగా సుబ్బలక్ష్మి సుతాపల్లి సూర్య భాను ఈలపోలు సుజాత ఈల పోలు వెంకట రత్నమ్మ మారగాని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

జీఎస్టీ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - పెదపూడి : స్థానిక గాంధీమెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టి తగ్గింపుపై ప్రజలకు మేలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుపై సమాజంలో అన్ని వ్యాపార వర్గాలు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేశారు. వారికి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 కె సత్యనారాయణ, ఇతర ఉపాధ్యాయులు, సచివాలయం కార్యదర్శి సుధీర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేటలోని సీతమ్మ క్యాంటీన్ సేవలు

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేటలోని ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ అన్నదాన సేవలు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. దాంట్లో భాగంగానే మంగళవారం తుమ్మలపల్లి భూపతి ట్రస్ట్ జనసేన సైనికులు సహకారంతో డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరున పేదలకు స్వయంగా రమేష్ వడ్డించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన అప్పటి నుంచి ప్రతివారం అన్న తన సేవలు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. అన్నదాన సేవలు ప్రతి మంగళవారం కొనసాగింపు జరుగుతుందని ఆయన అన్నారు.

రైతులు, మూగ జీవాలపై నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర - తాళ్లపూడి : మూగజీవాల ఆరోగ్యం పట్ల, పెద్దెవం గ్రామం లోని కలుషితమైన సుఖంది చెరువు పట్ల సత్వర చర్యలు తీసు కోవటం లో ప్రభుత్వ అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు ప్రశ్నించారు. తమ స్వగ్రామ్ లో సమస్యల పై అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని అన్నారు. గేదెలకు వరుస అనారోగ్యం ఎందువల్ల ఏర్పడు తుందన్న విషయాల తెలిపే టెస్ట్ రిపోర్ట్ లు ఇంకా ఎందుకు వెల్లడించడం లేదని, జిల్లా కలెక్టర్ వచ్చి వెళ్లిన తరువాత గేదెలకు ఇన్సూరెన్స్ చేయించాలన్న విషయం లో రైతు లను ఎందుకుప్రోత్సహించటం లేదని ఆయన ప్రశ్నించారు. సంకర జాతి గేదెలకు మాత్రం ఈ రోగం తొందరగా సోకుతుందని గుర్తించిన వైద్యాధికారులు గేదెలను మందులు ఇచ్చినా కాపాడలేక పోతున్న స్థితిలో కనీసం రైతుకు మేలు కలిగించే ఇన్సూరెన్స్ కూడా ఇప్పించక పోవటం శోచనీయం అన్నారు. గేదెల అనారోగ్యం వల్ల 60 లక్షల రూపాయలకు పైగానే ఆస్తి పరోక్షంగా పోగొట్టుకున్నారని, నష్ట పరిహారం మాటలా ఉన్నప్పటికి, మిగిలిన గేదెల కు ఇన్సూరెన్స్ కల్పిస్తే కొంత నష్టాన్ని తగ్గించిన వారవుతారని అన్నారు. ఇక చెరువు విషయానికి వస్తే గత ఆరు సంవత్సరాలుగా పంచాయతీ ఆదాయం పోయిందని, కనీసం గేదెలు నీళ్ల తాగేందుకు కూడా వీలు లేక నిరుపయోగం గా మారిందని అన్నారు. విషపూరిత నీటిగా మారిందన్న సమాచారం తెలిసిందని, నీటిని శుభ్రం చేయించి ప్రజలకు, పంచాయతీలకు వినియోగపడేలా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వృత్తి శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన ఉన్నతి ఫౌండేషన్

విశాలాంధ్ర - కాకినాడ: నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు వృత్తి శిక్షణను అందించే లాభాపేక్షలేని సంస్థ అయిన 'ఉన్నతి ఫౌండేషన్' కాకినాడలో కొత్త శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించింది. కెప్టెన్ సుబ్బారావు ప్రభల ఉదార మద్దతుతో ప్రారంభించబడిన ఈ కేంద్రం, కీలకమైన ఉపాధి నైపుణ్యాలును , ఉద్యోగ అవకాశాలను పొందేందుకు యువతకు వీలు కల్పిస్తుంది. 2024 లో కాకినాడలో తన శిక్షణా కార్యక్రమాలను ఉన్నతి ప్రారంభించింది, దాదాపు 70 మందికి పైగా యువతకు విజయవంతంగా శిక్షణ ఇచ్చి వారికి ఉపాధిని కల్పించడంలో సహాయపడింది. అంతేకాకుండా, ఈ సంస్థ యూఏన్ఎక్సీ కళాశాలల్లో శిక్షణా కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తోంది. కాకినాడలో దాదాపు 1,700 మంది విద్యార్థులకు చేరువవుతోంది. కొత్తగా ఏర్పాటుచేయబడిన యూఏన్ఎక్సీ వృత్తి శిక్షణా కేంద్రం, మోడల్‌తో కలిపి, ప్రతి సంవత్సరం కాకినాడలో 2,000 మందికి పైగా యువతకు నైపుణ్యం, వృత్తి శిక్షణ, ఉపాధి అవకాశాలను ఉన్నతి అందించనుంది . వృత్తి శిక్షణ కేంద్రంలో, శిక్షణ పొందిన ప్రతి వ్యక్తికి 35వ రోజు శిక్షణ నాటికి ఉద్యోగం లభిస్తుందనే భరోసా అందించబడుతుంది , ఇది దీర్ఘకాలిక, స్థిరమైన కెరీర్‌లకు పునాది వేస్తుంది."ఈ కేంద్రం ప్రారంభించడం ద్వారా, కాకినాడలో వీలైనంత ఎక్కువ మంది యువతను నేటి ఉద్యోగ రంగంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడమే మా లక్ష్యం. ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేయడంలో ఉదార మద్దతు ఇచ్చినందుకు కెప్టెన్ సుబ్బారావు ప్రభలకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఉన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ స్వామి అన్నారు.

మామిడి, జీడి మామిడి సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : మామిడి, జీడి మామిడి సాగులో రైతులు సస్యరక్షణ చర్యలను పాటించాలని శాస్త్రవేత్త డాక్టర్ సునీత పేర్కొన్నారు. మండలంలోని జె తిమ్మాపురం గ్రామంలో ఉద్యాన శాఖాధికారిణి కటకం సత్య శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మంగళవారం మాట్లాడారు. రైతులు మామిడి, జీడి మామిడి సాగులో శాస్త్రవేత్తలు సూచించిన విధంగా సస్య రక్షణ చర్యలను చేపట్టాలన్నారు. అలాగే ఉద్యాన శాఖ అందిస్తున్న రాయితీలను రైతులకు వివరించారు. రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

సీఐటీయు మండల కన్వీనర్ ఎం రాజేశ్వరి

విశాలాంధ్ర - పెదపూడి : ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయు మండల కన్వీనర్ ఎం రాజేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంపర, పెద్దాడ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు, ఆశ వర్కర్ల డే సందర్భంగా మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈమేరకు వినతి పత్రం ఆరోగ్యకేంద్రంలో అందజేశారు. ఆశ వర్కర్లకు పని భారాన్ని తగ్గించాలని, సెలవులు ఇప్పించాలని, మట్టి ఖర్చులు జీవో వెంటనే విడుదల చేసి అమలు చేయాలని కోరారు. సిఐటియుగా ఆశ వర్కర్ల ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల జిల్లా నాయకురాలు పద్మ, మండల నాయకులు కె వీరలక్ష్మి, వల్లూరి ఉమావతి, జి ఈశ్వరమ్మ, రత్నం

సమన్వయంతోనే గుర్తింపు

విశాలాంధ్ర - సామర్లకోట : మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటే, మంచి ఎంపీడీవోలుగా గుర్తింపు తెచ్చుకోవచ్చని సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ కేఎన్‌వి ప్రసాద్‌రావు అన్నారు. నెల రోజుల పాటు ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న ఎంపీడీవోల రెండో బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ ప్రభుత్వంలో పంచాయతీ రాజ్‌లో సంస్కరణల ఫలితంగా త్వరగా పదోన్నతులు వస్తున్నాయని ప్రిన్సిపాల్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఎంపీడీవోలు ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ఇతర అధ్యాపకులను సన్మానించారు. అనంతరం ఎంపీడీవోలకు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఒక ప్రిన్సిపల్ జి రమణ, చీఫ్ ఇన్స్ట్రక్టర్ డి శ్రీనివాసరావు, డిడిఓ ఎస్ఎస్ఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - కరప : : కరప నక్క సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్, ఎస్సేరు పబ్లిక్ స్కూల్ నందు, ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నిర్మలాదేవి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించి ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. జీఎస్టీ స్లాబ్ రేట్లు పై విద్యార్థులకు అవ గాహన కల్పించమని ఎంపీడీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధిక ఉప్పుతో రక్తపోటు సంక్షోభం

విశాలాంధ్ర - రాజమండ్రి: నిత్యం తీసుకునే ఆహారం లో మనకు తెలియకుండానే జోడించబడే అధిక మోతాదులోని ఉప్పు రక్త పోటుకు ప్రధాన కారణంగా మారుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ప్రపంచ గుండె దినోత్సవం సందర్భం గా రాజు న్యూరో మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎన్ . వినోద్ కుమార్ మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో దాచిన ఉప్పు యొక్క నిశ్శబ్ద ప్రమా దకరమైన పాత్రపై తెలుసుకోవాలన్నారు. ఇటీవలి డేటాలో పట్టణ ప్రాం తాల్లో దాదాపు 38 శాతం మంది పెద్దలు, గ్రామీణ ప్రాంతాల్లో 28 శాతం మంది అధిక రక్తపోటుతో జీవిస్తున్నారని, మారుతున్న ఆహార అల వాట్లు, పట్టణ జీవనశైలి యాక్సిలరేటర్లుగా పనిచేస్తున్నాయన్నారు సమస్య ఎల్లప్పుడూ కనిపించదు అని, చాలా మంది వారు టేబుల్ వద్ద జోడించే దాని ద్వారా మాత్రమే ఉప్పును వినియోగిస్తారని నమ్ముతున్నప్పటికీ, 70 శాతం కంటే ఎక్కువ ప్యాకేజీ స్నాక్స్, రెడీ టు ఈట్ భోజనం, ప్యాకింగ్ కూరగాయలు, పాపడ్లు, చట్నీలు, రెస్టారెంట్ కూరలు మరియు ఫాస్ట్ ఫుడ్లలో దాగి ఉన్నాయని రీసెర్చ్ హైలైట్ చేస్తుందన్నారు. సగటు రోజువారీ తీసుకోవడం 9 గ్రాములను తాకడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సిఫార్సు చేసిన 5 గ్రాముల కి రెట్టింపు అవుతుందన్నారు.

ఈ ఉప్పు రూపంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు అత్యవసర ప్రజారోగ్య సవాలును ఎదుర్కొంటోందని, రక్తప్రవాహంలో అదనపు సోడియం శరీరం నీటిని నిలుపుకోవటానికి, రక్త పరిమాణాన్ని పెంచడానికి మరియు గుండెను వడకట్టడానికి కారణమవుతుందన్నారు. కాలక్రమేణా ఇది గట్టి రక్త నాళాలు, మూత్రపిండాల నష్టం మరియు గుండెపోటు మరియు స్ట్రోక్ యొక్క అధిక అవకాశాలకు దారితీస్తుందని చెప్పారు. ఒక అధిక ఉప్పు భోజనం కూడా సున్నితమైన వ్యక్తులలో గంటల్లో రక్తపోటును పెంచుతుందని అన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో వివిధ గ్రామాల్లో పలు కుటుంబాలకు మంగళవారం నా సేన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారుల కుటుంబాల ఇంటి వద్దనే పంపిణీ చేశారు. సింగవరం, రఘుదేవపురం గ్రామాల్లో సుమారు మూడు లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను లబ్ధిదారుల అందచేశారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ సీఎం సహాయ నిధి చెక్కులు ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక బరోసా కలుగుతుంది అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి, సంక్షేమంకు పెద్ద పీట వేస్తూ సుపరిపాలన సాగిస్తుంది అని అన్నారు. ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్ర మంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.